16లో...

## రాజన్న ఆలయంలో భక్తజన సంద్రం




# కరీంనగర్ వార్త



మంగళవారం 22, నవంబర్ 2022 | 16 పేజీలు


# చలి పంజా



- రోజు రోజుకూ తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం
- జన జీవనానికి ఇబ్బందులు
- డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత చలి!

**కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి:** రోజు రోజుకూ పెరుగుతున్న చలితో జనం అతలాకుతలమవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టాయి. దీంతో రాత్రి పూట మరింతగా ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో జన జీవనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఆదివారం పగటి ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే కేవలం 28 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. నవంబర్ మాసంలోనే ఈ రకమైన పరిస్థితి తలెత్తితే వచ్చే డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత చలి తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

2 లో..

### ఆసరా పింఛన్‌కు ఆధార్ ఒకరిది..

# పేరు మరొకరిది

**ఖాతా నుండి డబ్బులు తీస్తుంది ఎవరు...?**

**అర్హులకు అందని ఆసరా**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్ పథకం లక్ష్యం నీరుగారుతోంది. వయో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఆర్థికంగా బలోపేతం చేయడానికి నిరుపేదలు పొందాల్సి ఉంది. ఆసరా పింఛన్ అర్హులకు పింఛన్లు ఇవ్వమంటే అధికారులు కొర్రీలు పెడుతుంటారు.



2 లో..




## సౌలభ్యం కోసమే కొత్త మండలాలు ఏర్పాటు

**మంత్రి కొప్పుల ఈశ్వర్**



**మేడిపల్లి, ప్రభాతవార్త:** పరిపాలన సౌలభ్యం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త మండలాలు ఏర్పాటు చేస్తున్నారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లు అన్నారు.

16వ పేజీలో...



### శ్రీరాములపల్లి రైతన్నకు దక్కిన

## అరుదైన గౌరవం

8లో...

### ప్రజావాణిలో వచ్చిన సమస్యలను

## సత్వరంగా పరిష్కరించాలి

- ప్రజావాణికి 33 ధరఖాస్తులు - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరంగా పరిష్కారం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.

# ఆసరా ఫించన్‌కు ఆధార్ ఒకరిది...పేరు మరొకరిది

(మొదటి పేజీ తరువాయి..)






పింఛన్లు పక్కదారి పడుతున్నా వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అంటీ ముట్టన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఈ అధికారులు ఎవరిని కాపాడుతున్నారు...? ఆసరా ఫించను సిరిసిల్ల మున్సిపల్ పట్టణం సాయినగర్‌లో గతంలో ఒక వ్యక్తికి ఆసరా ఫించన్ వస్తుండేది. కానీ అతను చనిపోయిన తర్వాత కూడా అతని స్థానంలో వేరొక వ్యక్తి ఫోటో, ఆధార్ నంబర్, బ్యాంకు ఖాతాను మున్సిపల్ కార్యాలయంలో ఆన్లైన్ నమోదు చేశారు. చనిపోయిన తర్వాత కూడా 8 నెలలుగా వేరొక వ్యక్తి(ప్రజాప్రతినిధి) పేరిట ఖాతాలో జమ అయినట్లు అప్పుడు అధికారులు గుర్తించి తొలగించారు. ఇప్పుడు కూడా అదే సాయినగర్‌లో చెట్టి మంగ అనే మహిళకు 2016లో బీడీ కార్మికురాలిగా ఆసరా పింఛన్ రెండు నెలలుగా ఆమె ఖాతాలో జమ అయిన తర్వాత అధికారులు బందు చేసినారు. చెట్టి మంగ ఈమె ఆధార్ నంబర్‌తో మరో మహిళ నల్ల హారిక అనే పేరును ఆసరా పింఛనులో నమోదు చేసి మంగ బ్యాంకు ఖాతాలో ఆసరా పింఛను జమచేసినారు. చెట్టి మంగ బ్యాంకు ఏటీఎం కార్డు మా వద్ద లేదని ఈమె భర్త చెట్టి చంద్రం బ్యాంకు నుండి మాకు తెలియకుండానే ఎవరో ఎటిఎం ద్వారా డ్రా చేస్తునా ్నరని ఆరోపించాడు. చెట్టి చంద్రం పుట్టిన తేదీ ఆధార్ కార్డులో 1975 ఉంటే మున్సిపల్ కార్యాలయంలో 1967 అని నమోదు చేసి వయోవృద్ధుల పించను అతనికి తెలియకుండానే 2016లో మంజూరైనట్లు తెలిపాడు. నాలుగున్నర సంవత్సరాలుగా నా ఆంధ్రబ్యాంకు (యూనియన్ బ్యాంకు) ఖాతాకే జమవుతున్నాయని అధికారులు తెలిపారు. నాకు చదువు రాదని, సంతకం కూడా పెట్టడం రాదని అన్నాడు. నాపేరుతో ఎవరో సంతకం పెట్టి ఎటిఎం కార్డు తీసుకున్నారని అంటున్నాడు. నా ఏటీఎంతో వేరే వ్యక్తి ఎవరో ప్రతినెలా డ్రా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. నా భార్య చెట్టి మంగ సెకండ్ కరోనా టైంలో కరోనా సోకి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌లో మరణించింది. మరణించిన తర్వాత కూడా ఆరు నెలల వరకు ఆసరా ఫించన్‌ను ఏటిఎం ద్వారా ఎవరో డ్రా చేశారని తెలిపారు. ఇదే విషయమై సిరిసిల్ల మున్సిపాలిటీలో సమాచార హక్కు చట్టం కింద నా భార్య ఆధార్ నెంబర్‌తో నల్ల హారిక అనే వ్యక్తి పేరిట పించన్ వస్తుందని దరఖాస్తు చేశానని ఇప్పటివరకు సమాచారం ఇవ్వకుండా అధికారులు ఆఫీసు చుట్టూ తిప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. సిరిసిల్ల గాంధీ చౌక్‌లో గల ఎస్బిఐ బ్యాంకులో నా భార్య పేరు ఉన్న అకౌంట్ స్టేట్మెంట్ కోసం బ్యాంకుకు దరఖాస్తు మూడుసార్లు ఇచ్చినా తీసుకోలేదని అన్నాడు. ఖాతాలో డబ్బులు లేవని వెయ్యి రూపాయలు జమ చేయమన్నారు. జమ చేసిన రశీదు, ఫ్యామిలీ సర్టిఫికెట్, నా ఆధార్‌కార్డు జిరాక్సు, నా బిడ్డ ఆధార్ కార్డు జిరాక్సు పెట్టినా కూడా స్టేట్మెంట్, ఖాతాకు నామిని ఎవరు ఉన్నది, ఎక్కడి నుండి డ్రా చేస్తున్నారని చెప్పమంటే బ్యాంకు అధికారులు చెప్పడం లేదని అంటున్నాడు. జిల్లా ఆసరా ఫించన్లు ఇచ్చే అధిరాకిని నల్ల హారిక భర్త పేరు ఎవరు ఉన్నారని చెప్పమంటే సమాచార హక్కు చట్టం మున్సిపల్‌లో పెట్టమని ఉచిత సలహా ఇచ్చాడని ఆవేదన వ్యక్తం చేశాడు. అర్హులైన ఆసరా ఫించన్లు చాలామంది అర్హులు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల వారికి రాకుండా పోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం సొమ్ము పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించి పేదల సొమ్ము తినే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

# ఈ నెల 24న ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి

## ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన బిసీ నాయకులు

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా బిసి నాయకులు ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించారు.పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి చట్టసభల్లో 50% శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ పార్లమెంటు వద్ద ధర్నాతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి బీసీ బిల్లు పెట్టాలని ఒత్తిడి తెస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జీకూరి శ్రీహరి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్,బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి నాయకులు తిరుపురం శ్రవణ్‌కుమార్,బాలె మురళిధర్,నారపాక ప్రభాకర్,నారపాక అనిల్‌కుమార్,సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు గుంటి గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

# చలి పంజా

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదు కావడం కూడా చలి పెరిగేందుకు కారణమంటున్నారు. వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరగడంతో పాటు ప్రాజెక్టుల్లో, చెరువుల్లో, బావుల్లో సైతం నీటి మట్టం పెరిగింది. దీంతో తేమ శాతం కూడా పెరగడంతో చలి అధికమవుతుందంటున్నారు. రాత్రి వేళల్లో ఇళ్లల్లో జనం ఫ్యాన్లు ఆఫ్ చేసి దుప్పట్లను కప్పుకుని పడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎసిలు, కూలర్లను ఎప్పుడో పక్కన పెట్టారు. హీటర్లను బయటకు తీసి రెండు పూటలా వేడి నీటితో స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కార్తీక మాసంలో ప్రజలు ఎక్కువగా చల్లటి నీటితో స్నానం చేస్తారు. చలి తీవ్రతను తట్టుకోలేక వేడి నీళ్లతో స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క కార్తీక సోమవారం మాత్రం చల్లటి నీళ్లతో స్నానం చేసి ఉపవాసాలుంటూ భక్తిపారవశ్యాన్ని చాటుకుంటున్నారు. ఇంత వరకు నవంబర్ మాసంలో తీవ్రమైన చలిని చూడలేదని పలువురు పేర్కొంటున్నారు. స్వెట్టర్లు, మంకీ క్యాపులను సాయంత్రం 6 గంటలు కాగానే వేసుకుంటున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి ప్రభావం ఉండడంతో వాటిని వేసుకోక తప్పడం లేదు. ముఖ్యంగా వృద్దులు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేకువజామున చలి మంటలు వేసుకుని కాపుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో ఉంటున్న వారు మరింత చలిని ఎదుర్కొంటున్నారు. భవనాలలో ఉంటున్న వారికి అంతగా చలి ప్రభావం ఉండకపోవడంతో కొంత మేరకు ఉపశమనం పొందుతున్నారు. రాత్రి 8 అవగానే జనం ఇళ్లకు పరిమితం అవుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారి సంఖ్యల తగ్గింది. మున్ముందు చలి తీవ్రత అధికమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇప్పటి నుండే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు వణుకుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)



సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఏ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 33 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మకరంద్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# కొమిరలో మన ఊరు - మన బడి పథకం

**- 46.47 లక్షల పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దాసరి**

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం కొమిరె గ్రామంలో యూపిఎస్ స్కూల్‌కి 46.47 లక్షలు (మౌలిక వసతుల కొరకు) రూపాయలు పనులకు భూమి పూజను సోమవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల మౌలిక వసతుల కొరకు " మన ఊరు - మన బడి " కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు తరగతి గదులతో పాటు గదులలో సౌకర్యం కల్పించడానికి సోమవారం గదుల నిర్మాణం కొరకు పనులు ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో కునారపు రేణుకాదేవి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల మహేందర్, కన్వీనర్ డాక్టర్ సతీష్, ఎంపిటిసి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, సర్పంచ్ మూల ఉమా మహేశ్వరి, ఉప సర్పంచ్ లింగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మొండయ్య, నర్సింహ రెడ్డి, కోమల్ రెడ్డి, వీరయ్య, లింగయ్య, రాకేష్, మల్లయ్య, రాజయ్య, సదయ్య, మధు, ఎస్ఎంసి చైర్మన్ స్వప్న - వీరయ్య, సర్పంచులు గుండేటి మధు, చిరంజీవి, నాయకులు చిన్న స్వామి, మొగిళి, ప్రధానోపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# 2023లో మళ్ళీ మనదే అధికారం

**- ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలి**

**- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అత్యధిక స్థానాలను సాధించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జమ్మికుంట మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి నుండి గులాబీ పార్టీకి కంచుకోటగా నిలిచిన హుజురాబాద్ గడ్డపై 2023లో గులాబీ జెండా పాతాలని, దాని కోసం ప్రతి కార్యకర్త ఇప్పటి నుండే బలంగా ధృడ సంక్పంతో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తన మీద ఉన్న వాత్సల్యంతో తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ శాసనమండలి సభ్యత్వాన్ని అప్పజెప్పినా కూడా మజా లేదని, పెద్దాయన ఆశీర్వాదంతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేనే పోటీలో ఉండాలి అని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయని, పార్టీ గెలుపు కోసం నాతో పాటుగా ప్రతి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, వావిలాల ఎంపిటిసి మర్రి మల్లేశం, కో ఆప్షన్ మెంబర్ ఎండి. రఫీఖాన్, టిఆర్ఎస్ జక్కెన సత్యం, దుర్గాప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తగ్గించాలని రాస్తారోకో

### -మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మున్సిపల్ ఈవోకు వ్యతిరేకంగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ఇష్టారాజ్యాంగా పెంచి వ్యాపారుల పొట్ట గొడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో ధర్నా కార్యక్రమనిక మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు హాజరై ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి అక్రమ ఇసుక రవాణాలను ప్రోత్సహిస్తు కోట్ల రూపాయలు దండుకుంటున్నారని, ప్రజా సమస్యలను మరిచి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు 500ఉంటే ప్రస్తుతం ఐదు వేలు వసూలు చేస్తున్నారని ప్రభుత్వ జీవోను తుంగలో తొక్కి అధిక లైసెన్స్ ఫీజులు పెంచి ప్రజలను



వ్యాపారులను ఇబ్బందు లకు గురి చేస్తు న్నారన్నారు. అక్రమ ఇసుక రవాణాతో పట్టణంలో రోడ్లన్ని గుంతల మయంగా మారినాగాని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అంతకు ముందు స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేయటానికి సమయాత్తం అవుతుండగా అక్కడి పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్, ఎస్సై ఉపేందర్‌రావు, పోలీస్‌లు పెద్ద ఎత్తున చేరుకొని రాస్తారోకోకు అనుమతి లేదని కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెల కొంది. మాజీ ఎమ్మెల్యే విజ య్‌ను అరెస్టు చేస్తామని జీపులోకి ఎక్కిస్తుండగా కార్యకర్తలు అడ్డు కున్నారు. రాజీవ్ రహదారి గుండా ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి, ట్రేడ్ లైసెన్స్ ఫీజులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మున్సిపల్ వారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, ఉట్ల వరప్రసాద్, గొట్టం మల్లయ్య, వెగోళం అబ్బయ్య, దన్నాయక్ దామోదర్‌రావు, చిలుక సతీష్, పన్నాల రాములు, కుమార్‌కిశోర్, చింతల రాజు, ఎండి రఫీక్, సిద్ద కనకయ్య పాల్గొన్నారు.

# సామాజికసేవలో సింగరేణి ముందుండాలి

### అభ్యర్థులందురూ పట్టుదలతో ఉద్యోగ సాధించాలి-పుట్ట మధు

రామగిరి, నవంబర్21, ప్రభాతవార్త: మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎలు సామాజికసేవలో ముందు ండాలని, అదే విధంగా సింగరేణి సంస్థ ఉచితంగా ఇస్తున్న శరీర దారుఢ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. అనంతరం అభ్యర్థులకు షూలు, టీషర్టులను అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఏరియాల ఆధ్వర్యంలో రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాగంణంలో నిర్వహిస్తున్న ఉచితంగా పోలీస్ ఉద్యోగాల సాధనకు అభ్యర్థులకు శరీర దారుఢ్య పరీక్షలకు హాజరైతున్న వారికి పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షూలు, టీషర్టులను అందజేశారు. ఈ సందర్బంగా పుట్ట మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన ఆనంతరం విద్యారంగంలో అనేక మార్పులు తీసుకచ్చి ప్రతి పేద విద్యార్థికి విద్యాను అందిచడంలో ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా ఏంతో మంది ఉన్నత స్థానాలకు, పలువురు పోలీస్ సబ్‌ఇన్స్పెక్టర్, కానిస్టేబులకు స్థానాలకు చేరుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్స్ రిక్రూట్ మెంట్‌లో భాగంగా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఉచితంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శరీర దారుఢ్య పరీక్షలకు శిక్షణను ఇవ్వడం ఆనంద నీయ మన్నారు. అదే విధంగా సామాజిక బాధ్యతతో పలు సేవకార్యక్రమాలు చేస్తూ సింగరేణి ముందుండాలని అన్నారు. అనంతరం ఉచిత శరీర దారుఢ్య శిక్షణను సద్వినియోగం చేసుకుంటున్న అభ్యర్థులకు తన తల్లిపేరుపై ఉన్న పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



షూలు, టీషర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, టీబీజీకేఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారద, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, నాయకులు ఆరేళ్ళి కొమురయ్య గౌడ్, ఆసం తిరుపతి, కుమార్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి సాంబయ్య, బత్తుల రమేష్, తదితరులున్నారు.

# ప్రజలకు జవాబుదారిగా అధికారులు ప్రజా ప్రతినిదులు పని చేయాలి

### - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రజలకు జవాబు దారిగా అధికారులు ప్రజా ప్రతినిధులు పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ఎంపిపి చిలుక రవీందర్ అద్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళిత కాలనీలో విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ అధికారులు పరిష్కారించాలని అన్నారు. నియోజక వర్గంలో దళితబంధు 500 యూనిట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి గ్రామానికి జనాబా ప్రతిపాదికన ఎంపిక చేస్తామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వ స్థలం ఉంటే ఐకెపి, ఫ్యాక్స్ సెంటర్‌లను మంజూరు చేస్తామని తెలిపారు. మండల సర్వ సభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. మండల పరిధిలోని కొనేరుపల్లి సర్పంచ్ తమ గ్రామ అభివృద్ధికి అప్పులు చేసి పనులు చేశానని ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదని ఆవేదన చెందారు. భంచన్ దండంపెడతా నా బిల్లులు ఇప్పించండని అధికారులను ప్రతి నిధులను వేడుకుంది. వివిధ శాఖల పనితీరుపై సభ్యులు అధికారులను నిలదీశారు. పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు జారీ కావడం లేదని గత ప్రభుత్వాలు పాత పాసు బుక్కులు పహాణీలు, 1(బి)లలో రైతుల పేర్లు నమోదై నప్పటికి ఎలాంటి వివాదాలు లేకున్న ధరణిలో పేరు రావడంలేదని రాగంపేట ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్టారెడ్డి, రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి మరణ ధృవీకరణ పత్రం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్యదర్శిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, తీసుకోకుంటే ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. చాకుంట పెద్ది శంకర్ మాట్లా డుతూ చాకుంటలో ఇండ్లమీదుగా విద్యుత్ తీగలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, ఎంపిడిఒ స్వరూప, మండల తహసీల్దార్ అంజటి రజిత, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఆడపిల్లలకు లక్ష ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు,మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన జాతర గుండ ఓదాలు అరుణలు కరెంట్ షాక్‌తో మృతి చెందడంతో అనాథలైన ఇద్దరు ఆడపిల్లలు సంజన కృష్ణవేణి లకు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ మొగ్గె మల్లేశం మానవత్వంతో పిల్లల భవిష్యత్తు కోసం లక్ష రూపాయలను ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.వీరి వెంట కర్ణాటక మాజీ మంత్రి హెచ్ఎం రేవన్న,కురుమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పొట్యాల మల్లేశం,ప్రధాన కార్యదర్శి కుమారస్వామి,జిల్లా మెంబర్లు పెద్ది సమ్మయ్య, పెద్దోళ్ల ఐలయ్యయాదవ్,బుచ్చయ్య,కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలి-పుట్ట మధు

రామగిరి, నవంబర్21, ప్రభాతవార్త



మండలంలోని చందనాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంను జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ ప్రారంభించిన ఆయన మాట్లాడారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండిచిన ధాన్యంను దళారులకు ముట్ట చెప్పి నష్ట పోకుండా ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యంను తీసుకచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. 24గంటల కరెంట్, రైతు భీమా, రైతు బంధు కల్పింస్తున్న రైతు బంధువుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. రైతు సంక్షేమంకు కేసీఆర్ కృషి ప్రతి రైతు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మెన్ ఇనగంటి భాస్కర్‌రావు, ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, ఆయా గ్రామా సర్పంచ్ దాసరి శంకర్, జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారద, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, ఎంపిటీసీలు, ఉప సర్పంచులు, కేంద్రం నిర్వహుకులు, మండల స్థాయి నాయకులు, పలువురు అధికారులు తదితరులున్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామడుగు ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై కరీం నగర్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రంగ సాయిపల్లి గ్రామానికి చెందిన యువకుడి కుటుంబానికి స్థానిక ఎంపిటిసి గుర్రం దేవిక రాజశేఖర్ దాతల సహకారంతో అండగా నిలిచారు. వివరాల మేరకు రంగసాయిపల్లి గ్రామానికి చెందిన చిలుముల సతీష్ గత వారం రోజుల క్రితం మోతె గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో సతీష్ తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో వారు స్థానిక ఎంపిటిసి సభ్యులు గుర్రం దేవిక రాజశేఖర్ దంపతులను సంప్రదించడంతో వారు బాధ్యత తీసుకుని వైద్య ఖర్చుల కోసం దాతల సహకారాన్ని కోరగా వచ్చిన 46000 వేల రూపాయలను సోమవారం పోలీస్‌స్టేషన్‌లో రామడుగు ఎస్సై అంజయ్య చేతులమీదుగా చిలుముల సతీష్ తల్లిదండ్రులకు అందజేశారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన మేమున్నమంటూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న గుర్రం దేవిక రాజశేఖర్ దంప తులను ఎస్సై అంజయ్య అభినందించారు.

## సర్వేజన సుఖినోభవంతు

ఎలిగేడు,ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ వారి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపును ఏర్పాటు చేసి అర్హులైన 40 మందిని ఆపరేషన్ చేయించడానికి రేకుర్తి వంపించడం జరిగింది. పెద్దాపూర్ గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తి బాగుండాలనే ఆలోచనతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. బీజేవైఎం పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కంకణాల జ్యోతిబసు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే భాగ్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తీగల అశోక్‌గౌడ్,సిపిల్లి అంజయ్య, పాల్గొన్నారు.

**PASSPORT LOST**
**ATIYA SULTANA,W/O ASHFAQ MOHAMMED KHAN**, Aged 49 years, Occupation:House Wife, R/o H.no 7-4-37/1, Kashmir Gadda, karimnagar. I lost my original Passport on 08th November, 2022 at Jagtial in Jagtial District. My Passport No.T-0642054,if any one found please
**contact: Cell :9949639019.**

# తెలంగాణలో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలి-బానోత్ కర్ణ

*రామగిరి, నవంబర్21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 52ను రద్దు చేయాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ నాయక్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే ఆదివారం రాత్రి రాష్ట్రంలో ఉన్న వివిధ గిరిజన ఐక్యవేధిక సంఘాల నాయకులంతా సంఘం జాతీయ అధ్యక్షులు పివి రమణ, కార్యదర్శి హరిరామ్ నాయక్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సమావేశం కావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గిరిజనుల పలు హక్కుల సాధనపై చర్చించడం జరిగిదన్నారు. అనంతరం ప్రథమంగా తెలంగాణలో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలి తీర్మాణం చేయాడం జరిగిందన్నారు. అదే విధంగా గిరిజనుల హక్కుల సాధనకు పలు నిర్ణయాలను తీసుకోవడం జరిగిదన్నారు.




అందులో భగంగా నూతన పార్లమెంట్ భవనంకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు నామకరం చేయాలని అదే విధంగా వేంటనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేయాలని, గిరిజనులు 52 జీవోతో హక్కులను కొల్పోతారని, అందుకే జీవో నెంబర్ 52ను రద్దు చేయాలని, గిరిజనులపై జరుగుతున్న దాడులను. పరువు హత్యలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, సింగరేణిలో 10శాతం గిరిజనుల రిజ్వేషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని, తీన్మాణాలు చేయ్యడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాల్గోన్న సంఘం జాతీయ అధ్యక్షులు పివి రమణ, కార్యదర్శి హరిరామ్ నాయక్‌ల ఆధ్వర్యంలో 28న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నాయకులతో ధర్నా నిర్వహించి గిరిజనుల సమస్యల సాధనకు కేంద్ర వినతి పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ ఐక్యవేధిక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమన్నారాయణ, వెలుగు నాగార్జున, నాగారావ్, రాధకృష్ణ, భిక్షా నాయక్, వివకుమార్, రాంచంద్రరావు, భూక్యా బాబు, శేషాద్రి, రాష్ట్రంలో గల వివిధ గిరిజన సంఘాల నాయకులు పాల్గోన్నారని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ నాయక్ తెలిపారు..

## దళిత బందు అర్హులకు ఇప్పించాలి

*రాయికల్, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన నిరుపేద మాదిగ కులస్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న దళితబందు పథకం అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు భూమేశ్వర్ మాట్లాడుతూ నిరుపేద అర్హులకు ప్రభుత్వ పతకాలు అందేలా చేయాలని, ఈ పథకంలో అనేక తప్పులు జరుగుతున్నాయని, సుమారు 2వందల కుటుంబాల మండల, గ్రామ ఎస్సీ మాదిగ కులస్థులున్నారని, ఇట్టి విషయాన్ని ప్రభుత్వ అధికారులకు నివేదిక అందిచాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కులస్థులు పాల్గొన్నారు.

## కరాటేలో చాంపియన్‌షిప్ విద్యార్థులను అభినందించిన ఎస్సై

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



ఈ నెల 2వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్‌లోని అన్నోజీ గూడ శివాస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన 36వ షోటోకాన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 పతకాలు సాధించిన చిగురుమామిడి మండల కరాటే విద్యార్థులను, కరాటే మాస్టర్ రమేష్‌ను సోమవారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై దాస సుధాకర్ ఈ సందర్భంగా అభినందించారు. ఇందులో డార్విన్ పాఠశాలకు చెందిన ఎం సుశాంత్ (సిల్వర్), జే విక్టర్, డి అంజనీప్రసాద్‌లు (కాంస్యం), కొండాపూర్ బుర్ర కరుణాకర్ (స్వర్ణం), ఎన్ శశాంక్, బి నితేష్, జి విక్రమ్‌లకు (సిల్వర్), ఎం వైధిక్, వి బ్రహ్మవల్లి, బీ వినూత్నలకు (కాంస్యం) కటాఫ్స్ విభాగాలలో పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ బండారుపల్లి రమేష్, స్కూల్ హెడ్‌మాస్టర్ సమ్మిరెడ్డి, కొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ మార్క రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలుపు మందుల పంపిణీ

*రాయికల్, ప్రభాతవార్త*



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్, అఖిల భారత మొక్క జొన్న పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కుర్మపల్లి గ్రామంలో ప్రథమ శ్రేణి ప్రదర్శన కింద కలుపు మందును సోమవారం పంపిణీ చేశారు. వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.మధుకర్‌రావు మాట్లాడుతూ వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు, కలుపు నివారణ, నీటి యాజమాన్యంపై, శాస్త్రవేత్త డాక్టర్ డి.శ్రావణి వంగడాల గుణగణాలు, మొక్కజొన్నలో అధిక దిగుబడికి మేలైన యాజమాన్య పద్ధతులు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఉషారాణి మొక్కజొన్నలో పురుగులు ముఖ్యంగా కత్తెర పురుగు యొక్క యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ వివరాలు-నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం 25మంది రైతులకు 25ఎకరాలకు కలుపు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల సుమలతరాయమల్లు, ఉప సర్పంచ్ పుల్ల మల్లేశం, వార్డు సభ్యులు అంజయ్య, విస్తరణ అధికారి సుమలత, రైతులు శంకర్, మల్లేశం, రైతులు పాల్గొన్నారు.

## అంబారిపేటలో మెగా వైద్యశిబిరం

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా వెల్గటూర్ (ఎండపల్లి) మండలం అంబారిపేట గ్రామంలో



ఎల్‌ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎల్‌ఎం కొప్పుల ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ వైద్యశిబిరంలో ప్రతిమ ఫౌండేషన్ వైద్య బృందం పాల్గొంటారని,అన్ని రకాల అనారోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించనున్నారు.ఈ వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంతకుముందు మెగా వైద్య శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం లక్ష్మితిరుపతి,ఎంపిటిసి జాడి సుజాతరాజేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చారుమతి,ఎల్‌ఎం కొప్పుల ట్రస్టు సభ్యులు ఆకుల సురేష్,జాడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎస్.మల్లయ్య, కొత్త సత్తయ్య, మల్లేష్, నాగభూషణం, అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలను తిప్పకొట్టాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, కార్యదర్శి ఎండి.ముక్రంలు అందజేశారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో సోమవారం జరిగింది. ఈ నెల 27, 28, 29వ తేదీల్లో నిర్వహిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభ భారీ ప్రదర్శనను కార్మిక శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్, రాష్ట్ర, అధ్యక్ష, కార్యదర్శులు బాలరాజు, విఎస్ బోస్, ఉజ్జని రత్నాకర్‌రావు, ఎండి.యూసుఫ్, పల్లా వెంకట్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం మహాసభల వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కొక్కుల శాంత, మేకల సాయిశ్వరి, కార్యదర్శులు రాంబాబు, ఉస్మాన్, భాగ్యలక్ష్మీ, దేవాదాస్, ఐలయ్య, రాధ, రజియా, దశరథం, మధు, అశోక్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో విశేష హోమం

*రామగిరి, నవంబర్21, ప్రభాతవార్త*



మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల పురాతన ఆలయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో నేడు మాస శివరాత్రి పురస్కరించుకొని విశేష హోమంను ఆలయ అర్చకుల కంజర్ల సాగరాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించడంకు పూర్తి ఏర్పాట్లను చేశారని తెలిసింది. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గత కార్తీకమాసంను పురస్కరించుకొని 26నుంచి ప్రతి రోజు అష్టాక్షరీ సహిత గాయత్రి హోమం, లోకకళ్యాణం, గ్రామ ప్రజల సౌఖ్యం పడిపంటల అభివృద్ధికై అర్చకుల కంజర్ల సాగరాచార్యులు నిర్వహిచడం జరుగుతుంది. కార్తీకమాసం చివరి రోజు మంగళవారంతో ముగింపులో భాగంగా విశేష హోమంను నిర్వహించడంకు పూర్తి ఏర్పాట్లను చేశారు.

## దామోదర్‌ను అభినందించిన వెంకట్రావ్

*రామగిరి, నవంబర్21, ప్రభాతవార్త*



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని విధులు నిర్వ హిస్తున్న టీబీజీకేఎస్ నాయకుడు జక్కుల దామోదర్‌ను ఆ సంఘం అధ్యక్షులు బి. వెంకట్రావ్ సోమవారం అభినందించారు. వివరాల్లోకి వేళ్ళితే ఇటీవలే న్యూడిల్లీలో నిర్వహించిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్, బహుజన సాహిత్య అకాడమి ద్వారా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో (ఫోర్‌మేన్) విధులు నిర్వహిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు జక్కుల దామోదర్‌కు కార్మికరత్న అవార్డు (నేషనల్ అవార్డు) అందుకోవడం ఆనందనీయమని వెంకట్రావ్ అన్నారని. దామోదర్ వృత్తిని నిరంతరంగా అంకిత భావంతో నిర్వహిస్తూ మరింతగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూనే, రాబోయ్యే ఎన్నికల్లో టీబీజీకేఎస్ గెలుపు కృషి చేయాలని అన్నారని,ఆర్జీ3 ఏరియా టీబీజీకేఎస్ గౌతం శంకరయ్య తెలిపారు.

జగిత్యాల వార్త

# మత్స్యకారులకు ప్రభుత్వం మరింత చేయూతనివ్వాలి

## జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు నర్సయ్య

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని మరింత చేయూత అవసరమని ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య అన్నారు.సోమవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శంఖులపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో ముదిరాజ్ జెండాను నర్సయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో



ఎక్కడాలేని విధంగా మత్స్యకారులకు సంపూర్తి సహ కారాన్ని అంది స్తోందన్నారు.చెరువుల పూడికతీత, ఉచితంగా చేపపిల్లల పంపిణీ,పెరిగిన చేప విక్రయాలపై సబ్సిడీ వాహనాలనివ్వడం వంటివన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల పూచిలుకు జనాభా కలిగిన ముది రాజులు రాజకీయంగా వెనుకబడి పోతు న్నారని, ముఖ్య మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతతో కోరు తున్నానని ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే జగిత్యాల జిల్లాలో ముదిరాజ్ సంఘం జిల్లా భవనానికి స్థలం కేటాయించాలని స్థానిక శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్ కోరడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పరి రాజేష్,జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణకుమార్, శంకర్, మహేష్,రవి,మల్లయ్య,గంగారాం,దేవయ్య,శ్రీనివాస్,భూమయ్య,కొండయ్య,అశోక్,ఆనంద్,ముదిరాజ్ కుల బాందవులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సుదర్శన యాగం

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



లోక కళ్యాణార్థం చేస్తున్న సుదర్శన శ్రీలక్ష్మి నారాయణ సుదర్శన యాగం ముగిసినట్లు నంబి పార్థసారథి తెలిపారు.సోమవారం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గత 11 రోజులుగా నంబి నరసింహా చార్యులు నేతృత్వంలో సుదర్శన యాగం మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ శ్రీ వేణుగోపాల స్వామి అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో,సిరిసంపదలతో ఉండాలని తెలిపారు.యాగశాలలో దుష్టగ్రహ,బాధానివారణకు శ్రీనరసింహా ఇష్టి, జ్ఞానజ్ఞానాకృత, సర్వవిధ,పాప నివారణకు శ్రీమన్నారాయణ,ఇష్టియాగాలను నిర్వహించారు. శ్రీలక్ష్మి నారాయణ మహా క్రతువులో భాగంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం వేద మంత్రో చ్ఛరణలతో నిర్వహించి,కలశ జలాలను చల్లారు.యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నంబి రాంగోపాల చార్యులు,నంబి నృసింహాచార్యులు,నంబి మధుసూధన చార్యులు, నంబి విష్ణుస్వామి,వేణుమాధర్‌చార్యులు,రుద్రాంగి అజిత్,సృజన్, సముద్రాల జగన్మోహన్‌చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర వేయి లింగాల దేవాలయంలో తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజి శివకుమార్ ప్రత్యేక పూజలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస శివారులో గల శ్రీ సహస్ర వేయి లింగాల ఆలయంలో ఇంటలిజెన్స్ ఐజి వి.శివకుమార్ సోమవారం స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా పొలాస సహస్ర వేయిలింగాల దేవాలయంలో జరుగుతున్న దీపోత్సవం కార్యక్రమంలో ఐజీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐజీ శివకుమార్‌ను ఆలయ చైర్మన్ నల మాచు గంగాధర్,ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించిన అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు వైశ్యులు పాలొన్నారు.

## ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

**బుగ్గారం,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కస్తూరి రవి తామర పువ్వులకు వెళ్లి చెరువులో మునిగి చనిపోగా అతని కుటుబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు ఎల్ల ప్రసాద్,గుర్రం సురేష్ ఆధ్వర్యంలో దాతల ద్వారా జమచేసిన 25 వేల రూపాయలు తెలంగాణ ఇజ్రాయిల్ అసోసియేషన్ సభ్యులు గుగ్గిల్ల దేవరాజ్,చెన్నంగుల పోషన్న కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.సర్పంచ్ మూల సుమలత,శ్రీనివాస్,జైన సర్పంచ్ కురిక్యాల మహేష్,లిప్ట చైర్మన్ ఇనుగంటి ప్రేమ్‌చందర్‌రావు,బొడ్ల శివ,సముద్రాల సతీష్,గాదర్ల మధుకర్,మనోహర్‌రెడ్డి,బాలె లక్ష్మణ్,దూస మహేష్,చౌటపల్లి తిరుపతి,అంకం లింబాద్రి,స్థానికులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

### రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### నాణ్యత పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు

### మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

**జగిత్యాల,ప్రభాతవార్త :**



బైపాస్ రోడ్డు నాణ్యత పాటించి రోడ్డు వేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు.బైపాస్ రోడ్డు యందు జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు పనులు పూర్తి నాణ్యతతో పనులు చేయాలని,అధికారులు ప్రతి రోజు పనుల పురోగతి నాణ్యతలను పరిశీలిస్తూ నాణ్యత పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వీరి వెంట కౌన్సిలర్స్ అల్లే గంగసాగర్,క్యాదాసు నవీన్,జుంబర్తి రాజుకుమార్,కూతురు రాజేష్,నాయకులు,సిరికొండ సింగరావ్,బాలే శంకర్,కొలగాని సత్యం,వర్క్ ఇన్స్పెక్టర్ యాదగిరి ఉన్నారు.

## వీర్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఓసిపి 3 సిహెచ్‌పి పరిసర గ్రామమైన వీర్లపల్లిని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అధికారులతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ నెల 3న జరిగిన జిడికె 7ఎల్‌ఇపి గని ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో గ్రామస్థులు వారి గ్రామానికి సంబంధించిన సమస్యలను విన్నవించగా, స్పందిస్తూ అడిషనల్ కలెక్టర్ సూచనల మేరకు జిఎం ఎ.మనోహర్ గ్రామంలో ఉన్న సమస్యలపై పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులు జిఎం దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారుల అనుమతి కోసం పంపించడం జరుగుతుందని, వారి అనుమతితో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిఎం తెలిపారు. ఆయన వెంట డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిది రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఎస్టేట్స్ అధికారి సురేష్‌బాబు తదితరులున్నారు.

## వాలీబాల్ కోర్టును పరిశీలించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఈ నెల 22, 23న డబ్ల్యూపిఎస్అండ్‌జిఎ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నిర్వహించనున్న కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీల ఏర్పాట్లను సోమవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సోమవారం పరిశీలించారు. కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీలకు అన్ని ఏరియాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్న దృష్ట్యా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశంచారు. ఆయన వెంట డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఎస్టేట్స్ అధికారి సురేష్‌బాబు, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బెక్కం రవి, క్రీడాకారులు ఉన్నారు.

## వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు ఆకస్మికంగా సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న వాహనాలను పట్టుకొని వారికి ట్రాఫిక్ ఎసిపి బాలరాజ్‌చే కౌన్సెలింగ్ ఇప్పించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించి, అనంతరం నెంబర్ ప్లేట్ బిగించుకున్న వాహనదారులను పంపించారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ ఎల్. రమణను పరామర్శించి,ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

మెటుపల్లి వార్త



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మెట్‌పల్లి సిఐ శ్రీనివాస్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మొబైల్ ఫోన్‌కు వచ్చే మెసెజ్‌ల పట్ల ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి సిఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణంలోని హెచ్‌డిఎఫ్‌సి మెట్‌పల్లి బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మెగాలోన్ మేళాను నేషనల్ హైవే వద్ద నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్‌పల్లి సిఐ శ్రీనివాస్, సీనియర్ డా.గంగసాగర్, తెలంగాణ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సర్కిల్ హెడ్ పవన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతనంగా బ్యాంక్ ద్వారా లోన్ పొందుతున్న లబ్దిదారులకు లోన్ సాంక్షన్ పేపర్స్ అందించారు. ఈమేరకు సిఐ మాట్లాడుతూ బ్యాంక్‌ల ద్వారా మేసేజ్‌లు పంపినటు ౖ సైబర్‌నేరగాళ్ళు పంపి ఫోన్ చేసి బా ్యంక్ పిన్‌కోడ్ చెప్పమని ఎవరైనా మీకు ఫోన్ చేస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలని చర్యలు వెంటనే తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి మోసాలకు పేద ప్రజలు గురికావద్దని అలాగే బ్యాంక్‌లలో వడ్డీ రేటు తక్కువగా ఉంటుందని ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకుని లబ్ది పోందాలన్నారు.



బయట ఆధిక వడ్డీలకు పోయి అప్పుల పాలు కావద్దని తెలిపారు. తెలంగాణ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌ల సర్కిల్ హెడ్ పవన్ మాట్లాడుతూ బ్యాంక్ లోన్ పొందే ప్రతి లబ్ధిదారునికి మంచి సహాకారం లభిసు ్తందని మా బ్యాంక్ ద్వారా ప్రతి ఒక్కరికి లోన్ తక్కువ వడ్డీ ద్వారా లబ్దిపొందుతారాని దీనిని మహిళా మండలి లోన్, కారు లోన్, ట్రాక్టర్ లోన్, గృహ నిర్మాణ లోన్, అత్యధిక తక్కువ వడ్డీతో ఇవ్వబడునని బ్యాంక్ మేనేజర్‌ని సంప్రదించి లబ్ది పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు సొంతి రాజేంధర్, దురిశెట్టి నవీన్, మహ్మద్ ఉస్మాన్, వెల్ముల అనిల్, గుంట రమేష్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వాల్గొండలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో 35మంది భక్తులు అయ్యప్ప మాలధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ కొత్తగా దీక్ష తీసుకున్న కన్నె స్వాములకు దీక్ష యొక్క నియమ నిబంధనలను, పూజ విధానం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నె స్వాములు సుతారి రాజేంధర్, మాదరి సాయిబాబా, శంకర్‌లు, గురుస్వాములు గడ్డం జలపతిరెడ్డి, కొత్తూరి గంగారెడ్డి, కొమ్ముల చిన్నారెడ్డి, నారాయణరెడ్డి, గాదె మనోహర్, అయ్యోరి దశరథం, మైదాసు శ్రీనివాస్, కొమ్ముల రాజిరెడ్డి, గజ్జి రాజిరెడ్డి, గంగాధర్, మోహన్‌రెడ్డి, రాజేంధర్, నరేష్‌రెడ్డి, గణేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ముత్యంపేట గ్రామంలో ప్రపంచ మత్స్యకార దినోత్స వం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు భూస ఎర్రయ్య మాట్లాడుతూ ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఎలోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అందోళనలు ఉధృతం చేసి తగిన విధంగా బుద్ది చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు ఎడ్ల పెద్దులు, బూస అనిల్, టిఆర్ఎంఎస్ సెక్రటరి ఎలమల వినోద్, రమేష్, హరీష్, తేజ, సాయి, సంపత్, ప్రకాష్, స్వామి, తరుణ్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రపంచ మత్స్యకారుల దినోత్స వం సందర్భంగా ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు , తెలంగాణాలోని ప్రతి గ్రామాన, పట్టణాల్లో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని నిర్ణయం మేరకు పట్టణంలోని ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ జెండాను సోమవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యఆరుల కోసం ప్రతి నియోజకవర్గానికి ఆర్థిక సహాయ సహాకారాలు ప్రభుత్వం అందించాలని తెలంగాణ ప్రభుత్వాని ్న కోరారు. ఈ కార్యక్రమంలో డా.ఆనంద్‌బాబు, మెట్‌పల్లి పట్టణ ముదిరాజ్ సంఘాల అధ్యక్షుడు జక్కం బాబు, యామ గణేష్, చిన్న వెంకటి, జక్కం రమేష్, లోలపు శంకర్, ఊరేటి లక్ష్మణ్, మారంపల్లి సాయిలు, ముదిరాజ్ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 100వ రోజుకు చేరిన బండలింగాపూర్ నూతన మండల కేంద్ర దీక్ష

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలో బండలింగాపూర్ గ్రామంలో సంస్థాన్ బండలింగాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరహార దీక్ష సోమవారంతో 100వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా 100 నెంబర్ ఆకారంలో గ్రామ కమిటి సభ్యులు నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు.అనంతరం గాంధీ విగ్రహానికి, సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ లేని సమయంలో బండలింగాపూర్ గ్రామలో విద్యుత్ సౌకర్యం ఉందని బండలింగాపూర్‌కి పెద్ద చరిత్ర ఉందని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే చుట్టు పక్కల గ్రామాలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. ఇది వరకే చుట్టుపక్కల గ్రామా పంచాయితీల సర్పంచ్‌లు గ్రామ కమిటి వారు తీర్మాన పత్రాలు ఎమ్మెల్యేకి, కలెక్టర్‌కి అందించామని తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుని బండలింగాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్దికమిటి అధ్యక్షుడు పిట ్ల నాగార్జున గౌడ్, సాధన కమిటి అధ్యక్షుడు కూకట్ల భూమయ్య, సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ చెప్పాల రాజ్యం, ఎంపిటిసి అంకం స్వప్న శంకర్, మాజీ సర్పంచ్ జంగా గంగస్వామి, హనుమాన్లు, భూమరెడ్డి, సత్తన్నరెడ్డి, క్రాంతి కుమార్, నరేంధర్, లక్ష్మారెడ్డి, జలంధర్, భూమేష్, గట్టయ్య, గంగాధర్, శ్రీనివాస్, రాజలింగం, రాజసుధాకర్, నరేంధర్, నితిన్‌కుమార్, గోపు రమేష్, ఆశోక్, రుద్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు చిత్రపటానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాలాబిషేకం చేశారు. ఈ మేరకు కళ్యాణలక్ష్మి పదివేల కోట్లు 11.62 మందికి లబ్దిదారుల సంక్షేమంలో సరికొత్త రికార్డు సృష్టించి రైతుబందుకు ఐక్యరాజ్యసమితి గుర్తింపు ప్రపంచ దేశాల్లో 20 వినూత్నపథకాల్లో ఒకటిగా ఎంపిక కావడంతో ఆయన చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు.

## చౌకధరల దుకాణం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

చౌకధరల దుకాణం సంక్షేమ సంఘ సభ్యులు మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన పరాంకుశం విజయలక్ష్మి అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు చౌకధరల దుకాణం సంక్షేమ మండల సంఘం ఆధ్వర్యంలో రూ.10వేలను ఆర్థిక సాయంగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు తేలు శ్రీనివాస్ మాట్లాడుతూ తోటి డీలరు చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమని వాపోయారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మ్యాడపు శంకర్, కట్కం మురళి, అందె సత్యనారాయణ, కొండ వెంకటి శ్రీనివాస్, శంకర్, రేండ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివభక్త మార్కండేయ ఆలయంలో కార్తీక శోభ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని శ్రీ శివభక్త మార్కండేయ ఆలయంలో కార్తీక మాస చివరి సోమవారం పురష్కరించుకుని స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు రాజేష్ పంతులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య భాస్మాభిషేకం, సహాస్ర రుద్రాభిషేకం, అన్నపూజ కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, పద్మశాలి కులాస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణను పరామర్శించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్సీ రమణను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# మహానీయుల స్ఫూర్తితో అన్ని వర్గాలకు అండగా నిలుస్తా

**- కొమురయ్య స్మారక కమాన్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మహానీయుల స్ఫూర్తిని నింపుకుని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారిని అభివృద్ధిలోకి తీసుక వస్తానని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మండలంలోని ఆర్అండ్ఆర్ రచ్చపల్లి గ్రామంలో కామ్రెడ్ కనవేన కొము రయ్య స్మారకంగా అతని సోదరుడు సర్పంచ్ కనవేన శ్రీనివాస్ నిర్మించిన కమాన్ (ఆర్చి)ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానీయుల స్ఫూర్తితో అన్నివర్గాలవారికి న్యాయం చేయాలన న్నదే తన తపన అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల్లో పుట్టిన అంబేద్కర్, ఫూలే, సర్వాయి పాపన్నగౌడ్ లాంటి మహనీ యుల్లో కామ్రెడ్ కనవేన కొమురయ్య నిలుస్తాడనని అన్నారు. కొమురయ్య చేసిన పోరాటం అందరికి ఆదర్శమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కొము రయ్యకు సమాధి నిర్మించటానికి అనుమతుల రాలేదన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో అతనిపేరుతో గ్రామానికే స్వాగత తోరణం ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అధికశాతం ఉన్న బహుజనులే పరిపాలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి అవు తుందన్నారు. నియోజకవర్గం ప్రజలు ఆలోచన చేసి మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు అద్యక్షుడు ఆకుల కిరణ్, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలం శంకర్‌గౌడ్, ఉపసర్పంచ్ గు ర్రం సదానందం, తో పాటు గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు, పలువురు సర్పంచ్‌లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## డ్రాలో పేర్లు రాని వారికి స్థలం కేటాయించాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో డబుల్ బ్రెడ్ రూం లబ్ధిదారుల ఎంపిక చేసి డ్రాలో పేర్లు రానివారికి స్థలంతో పాటు ఇంటి నిర్మాణంకు 5లక్షలు మంజురు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట డబుల్ బ్రెడ్‌రూం జాబితలో పేరు వచ్చి ఇండ్లు రాని వారితో సిపిఐ అధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డ్రాలో పేర్లు వచ్చిన వారికి ఇండ్లు మంజరు చేయడంలో కాలపయాపన చేయకుండా ఇంటి నెంబర్ కేటాయించాలని అన్నారు. డబుల్ బ్రెడ్‌రూం ఎంపికలో కూడా అనర్హులకు రావడం జరిగిందని అరోపించారు .వెంటనే వారిని గుర్తించి రాని వారికి ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడం రమణ, గోవిందు లక్ష్మన్, అజయ్, పద్మ, శేఖర్, ఇండ్లు రాని లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సమస్యల పరిష్కరినికి కృషి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు పర్శ హన్మండ్లు

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్ అధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు పర్శహన్మండ్లు సోమవారం జిల్లా కేంద్రంలోని శివనగర్‌లో ముదిరాజ్ జిల్లా కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా పర్శహన్మండ్లు మాట్లాడుతూ ఆరు దశబ్దాలకు భిన్నంగా ఉండడం జరిగిందన్నారు. 8 సంవత్సరాలలో బండా ప్రకాష్ అధ్వర్యంలో తెలంగాణ మహాసభలు అనేకం విజయం సాధించడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌తో సమస్యలను వివరించి 15 డిమాండ్లు సాధించుకున్నామని తెలిపారు. ముదిరాజ్ భవన నిర్మాణంకు 300 కోట్లు విలువైన 5ఎకరాల స్థలం 5 కోట్ల రుపాయాలను తెలంగాణ ప్రభుత్వం మంజురు చేసిందని అన్నారు. మత్స్య కార్లుకు 1000 కొట్లు బడ్జెట్‌లో 75 శాతం సబ్సిడితో వివిధ పథకాలను ప్రభుత్వం అందిస్తుంనదని అన్నారు. విద్య ,ఉద్యోగ రంగాలలో అన్యాయం జరుగుతుందని ముదిరాజ్‌లను బిసి,డి నుండి బిసి,ఏ లోకి వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, దేవరాజ్, అంతయ్య, సిద్దన్న ,అంజయ్య, శ్రీకాంత్, నర్సయ్య, నారాయణ, రాజు, చంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత సహకరించాలి

**- మంథనిలో ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు**

మంథని - ప్రభాతవార్త




ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మంథని పట్టణంలో మత్స్యకారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బోయినిపేట నుండి ర్యాలీ ప్రారంభమైన పట్టణంలోని బతుకమ్మ విగ్రహాం నుండి గాంధీవిగ్రహాం మీదుగా అంబేద్కర్ విగ్రహాం, పూలేవిగ్రహాం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్టంలోని మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని ప్రమాదంలో మరణించని మత్స్యకారులకు రూ.10లక్షలు పరిహారం చెల్లించాలని మత్స్యకారుల కోసం మరిన్ని పథకాలను ప్రవేశపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు పొతరవేన క్రాంతికుమార్, సబ్బని సమ్మయ్య, పోలు శివ, బండారి ప్రసాద్, పోలు కనకరాజు, గుండా రాజు, సుంకరి జగదీశ్, నరెడ్ల కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



జిల్ల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గంగపుత్ర సంఘం అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గడప సత్యనారయణ అద్వర్యంలో భారీ ర్యాలీని గంగపుత్ర సంఘం నుండి పెద్దబజార్, పాత బస్టాండ్, అంబ్కేదర్ చౌరస్తా, గాంధి చౌక్ వరకు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభత్వం గంగపుత్రలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కూర శ్రీధర్, వంగల రాజు, ప్రవిణ్, నర్సయ్య, రాజనర్సు, కిషన్, రమేష్, కనకయ్య, నర్సింగ్ పాల్గొన్నారు.

## మత్స్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీటం

**జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ**

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మత్స్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీటం వేస్తుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొడ ఆరుణ అన్నారు. సోమవారం జిల్ల కేంద్రంలోని జిల్లా రైతు వేదికలో ప్రపంచ మత్స్య దినత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగానికి ఊపిరి పొసిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. నీళ్ల గోస పడ్డ ప్రాతం పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతు న్నాయని తెలిపారు. కాళేశ్వర ప్రాజేక్టులతో జలాశయాలు, చెరువులు నిండు కుండల ఉన్నాయని అన్నారు. జిల్లా ప్రిష్ హబ్‌ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జలాశయంతో మత్స్య సంపద పెరిగిందన్నారు. మత్స్య కారులు అర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, అధికారులు, డైరెక్టర్లులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి రాజకీయ సన్యాసం చేయవా ?

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గేలుపు పొందితే రాజకీయం సన్యాసం తీసుకుంటనాని మాట నిలబెట్టు కో అని టిఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు మనోజ్ అన్నారు. సోమవారం అంబ్కేదర్ చౌరస్తాలో రాజగోపాల్ రాజకీయ సన్యాసం ఎప్పుడు అంటు పెక్సితో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ గేలుపోందుతే రాజకీయ సన్యాసం తీసుకుంటన్నాని ఇంటర్వ్యూలో చెప్పిన్నరని అన్నారు. మాట నిలబెట్టుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరుణ్, మునీర్, అనిల్, అజయ్, సురేష్, మని షాద, సాయి, అజ్జు, పెరోజ్, శ్రీదర్, అఖిల్, యాదగిరి మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి

ప్రభాతవార్త,గంగాధర..

అనారోగ్యంతో ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకే ముఖ్యంత్రి సహాయనిధి తోడ్పడుతుందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని బూర్గుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చిక్తిస పొందుతున్న వారికి అండగా నిలచి ఆదుకుంటున్న ఘనత ముఖ్యంత్రిదే అన్నారు. మండలంలో లబ్దిదారులకు 11లక్షల57వేల చెక్కులను అందించారు. టిఆర్ఎస్ మండలాధ్యక్షులు మేచినేణి నవీన్‌రావు, నాయకులు సాగి మహిపాల్‌రావు, గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# గోదావరి నది పవిత్రత కోసం కంకణబద్ధులు కావాలి

**- పరబ్రహ్మానంద గిరి స్వామి**

**ధర్మపురి, ప్రభాతవార్త :** గోదావరి నది అత్యంత పవిత్రమైనదని, గోదావరి నదిని రక్షించుకుంటే మనకు జీవనం ఉంటుందని, గోదావరి నది పవిత్రత కోసం ప్రతిఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని పరబ్రహ్మానంద గిరిస్వామి అన్నారు. గోదావరి నది మహా హారతి వ్యవస్థాపక అధ్యక్షులు, మధ్యప్రదేశ్ బిజెపి ఇంచార్జి మురళీధర్‌రావు ఆధ్వర్యంలో ధర్మపురి క్షేత్రంలో గల గోదావరి నదికి మహా హారతి కార్యక్రమాన్ని సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పరబ్రహ్మానంద గిరిస్వామి మాట్లాడుతూ భారతదేశంలోని ప్రజలు హిందూ సనాతన ధర్మాన్ని పాటిస్తారని, పంచభూతాలను దైవంతో సమానంగా భావించడం జరుగుతుందన్నారు. భారతదేశం రామరాజ్యంగా తిరిగి తీర్చిదిద్దుకోవాలని



అందుకోసం మనమంతా ఆంజనేయస్వామిలాగా రాముని భక్తులం కావాలని సూచించారు. గోదావరి నది పవిత్రతను కాపాడుకుంటేనే మనందరికి మనుగడ ఉంటుందని అన్నారు. ప్రతిఒక్కరూ ధర్మాన్ని పాటించాలని, మనుష్యులు శాశ్వతం కాకపోయినా ధర్మం శాశ్వతంగా నిలుస్తుందని అన్నారు. గోదావరి పవిత్రత కోసం ప్రతిఒక్కరూ నిరంతరం కృషిచేయాలని సూచించారు.



**తెలంగాణకు గోదావరి నది హృదయంలాంటిది: మురళీధర్‌రావు**

తెలంగాణకు గోదావరి నది హృదయంలాంటిదని, గోదావరి నది పవిత్రత కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని గోదావరి మహా హారతి వ్యవస్థాపకులు, మధ్యప్రదేశ్ బిజెపి ఇంచార్జి మురళీధర్‌రావు అన్నారు. గోదావరి నది మహాహారతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధర్మపురిలో గోదావరి నది మహాహారతి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా భావిస్తున్నామని, గోదావరి మహాహారతి కార్యక్రమం దశాబ్దం పూర్తయినందున త్వరలో గోదావరి యాత్ర కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. గోదావరి హారతి కార్యక్రమంలో భక్తులు, యువకులు,



ప్రతిఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని అట్టి యాత్రను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. గోదావరి నది పవిత్రత మనందరి బాధ్యత అని, ప్రస్తుతం పంటలు పండించే సమయంలో ఫెస్టిసైడ్ వాడుతుండడంతో నేల కలుషితం అవుతుందని, దాంతో నదులు సైతం కలుషితం అవుతున్నాయని, కలుషితమైన నదుల నీరు మనుషులు వాడడంతో మనుషులకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గోదావరి నది పవిత్రతను కాపాడడం కోసమే గోదావరి యాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామని ధర్మపురి నుండి ప్రారంభించి భద్రాచలం వరకు 600 కిలోమీటర్లు ఇట్టి యాత్ర నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం గోదావరిమాతకు పూజా కార్యక్రమం నిర్వహించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, గోదావరి మహాహారతి బాధ్యులు రాంసుధాకర్‌రావు, హరగోపాల్, రాష్ట్ర, జిల్లా బిజెపి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు, స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో గీజర్లను ఆన్ చేసిన మాధవి వెంకటేశ్వర్ రావు దంపతులు

**- విద్యార్థులు తల్లిదండ్రులను ప్రేమించాలి పెద్దలను గౌరవించాలి**

**- చదువుతో పాటు సంస్కారం కూడా అవసరం**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని గూడెం గ్రామానికి చెందిన కీర్తి శేషులు చిట్నేని ఆగమ్మ నర్సింగరావు కుమారుడు చిట్నేని వెంకటేశ్వర్‌రావు వారి సతీమణి మాధవి చిట్నేని ఆగమ్మ నర్సింగరావు పేరుతో ట్రస్టును ఏర్పాటు చేసి మండలంలోని పలు గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు తమవంతు సహాయం చేస్తూ తోచిన విధంగా ముందుకు వెళ్తున్నారు. అదే క్రమంలో వారి కుమారులైన అభినవ్, సాయిరాంల జన్మదినం పురస్కరించుకుని మండలంలో గత వారం రోజులుగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. గత నెల అక్టోబర్ 18వ తేదీన వార్త దినపత్రికలో వేడినీళ్లు వచ్చే ్ఛలా చొరవ చూపండి అనే శీర్షికన వెలువడిన కథనానికి చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు స్పందించి సుమారు లక్ష రూపాయల ఖర్చుతో కూడిన ఎనిమిది గీజర్లను ఫిట్ చేయించిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా వాటిని ప్రారంభించి విద్యార్థులతో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను ప్రేమించాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పాలని గురువులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ట్రస్టు నిర్వాహకులు విద్యాసాగర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, బిజెపి నాయకులు చిట్నేని శ్రీనివాసరావు, హాస్టల్ ఇంచార్జి శ్రీలత, మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన రావడమే గొప్ప..**

**ఎస్ఎంసి చైర్మన్ కదిరె శంకర్‌గౌడ్**



హాస్టల్ విద్యార్థుల చన్నీటి కష్టాలను వెంకటేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి ఒక్కొక్కటి సుమారు పదిహేను వేల రూపాయల విలువ చేసే క్రాంప్టన్ కంపెనీ గీజర్లను ఎనిమిదింటిని డొనేట్ చేయడమే కాకుండా వాటి ఫిటింగ్ ఖరు ్చను కూడా వారే భరించారని, గత రెండేళ్లుగా ఈ సమస్యను చాలా మంది దృష్టికి తీసుకెళ్ళినా ఎవరూ స్పందించలేదని, ఈ మధ్య వార్త దినపత్రికలో కథనం రావడం మేము ఈ సమస్యను వెంకటేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లడం వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం దొరకడంతో ఎస్ఎంసి చైర్మన్‌గా విద్యార్థులకు వేడినీటి కొరత తీర్చలేకపోయానే అనే బాధ నుండి విముక్తి దొరికిందని, ఇందుకు చిట్నేని మాధవి వెంకటేశ్వర్‌రావు దంపతులతో పాటు సమస్యలను పత్రికా ముఖంగా ప్రజల దృష్టికి తెచ్చిన వార్త దినపత్రిక వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**హాస్టల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది...**

**- ఇంటర్ సెకండియర్ హాస్టల్ విద్యార్థిని శ్రీవిద్య**



2013 నుండి ఇప్పటి వరకు హాస్టల్‌లో వేడి నీరు లేక చాలా ఇబ ్బందులు పడ్డాము. ఇన్నాళ్లకు మా కస్టాలు గుర్తించి మాకు గీజర్లను ఏర్పాటు చేసి వేడినీటి సౌకర్యం కల్పించిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్‌రావు దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ సౌకర్యం వల్ల హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**చిట్నేని మాధవి వెంకటేశ్వర్‌రావు దంపతులకు ధన్యవాదాలు ..**

**- సెకండ్ ఇయర్ విద్యార్థిని స్వప్న**



కొన్నేళ్లుగా విద్యార్థులు పడుతున్న కష్టాలు ఈరోజుతో తీరనున్నాయి. చలికాలం రాగానే విద్యార్థులు చాలా ఇబ్బందిపడేవారు. గత సంవత్సరంలో ఓ విద్యార్థికి చన్నీటి స్నానం చేయడం వల్ల ఫిట్స్ వచ్చిందని, మా బాధలు గుర్తించి గీజర్లు ఫిట్ చేయించినందుకు చిట్నేని

# కేసుల పరిష్కారానికి రాజీయే రాచమార్గం

**- సీనియర్ సివిల్ జడ్జీ శ్రీ లేఖ**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పలు కేసుల పరిష్కారానికి రాజీపడడమే రాచమార్గమని రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ శ్రీలేఖ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాల పై అవగహన పెంచుకోవాలని, అప్పుడే తప్పులు చేయడానికి జంకుతారని అన్నారు.యువత కేసుల పాలయై వారి మంచి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. ప్రతి చిన్న విషయాలకు గొడవలకు పాల్పడవద్దనీ, ఆలోచనలతో పనులు చేయించుకోవాలన్నారు. ఏదైనా సమస్యలుంటే ఇరువర్గాలు కూర్చోని చర్చించుకోవని పరిష్కార మార్గాలు వెతుకుకోవాలన్నారు. కానీ చిన్న విషయాలకు గొడవలకు పాల్పడి, పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగవద్దన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరం చేసుకోవాలన్నారు. అనంతరం చట్టాలు, లోక్ అదాల్, ఎఫ్ఐఆర్,




ప్రాంసరి నోట్ల కాలపరిమితి,ప్రీలిగేటషన్ కేసులు, బాధితులకు నష్టపరిహారం వంటి అంశాల పై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్, న్యాయవాది శ్రీనివాస్, చింతోజ్ భాస్కర్‌లు, ఆడెపు వేణు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మారేడుపల్లికి మంత్రి కొప్పుల రాక

**పాలకుర్తి, ప్రభాతవార్త:** రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం మండలంలోని మారేడుపల్లికి రానున్నారు. గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. రెండు హైలెవల్ బ్రిడ్జీల నిర్మాణానికి ఆయన శిలాఫలకం వేయనున్నారని ఎంపిపి అనసూయ రాంరెడ్డి తెలిపారు.

# రాష్ట్ర ఫిష్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికిన యాదవ నాయకులు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. దూదిమెట్ల బాలరాజు యాదవ్‌కి కరీంనగర్ 8వ డివిజన్ అలుగునూర్ యాదవ సంఘం నాయకులు, యువత సోమవారం అల్గునూర్ చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాల్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవులు అన్ని రంగాల్లో రానిచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని, యాదవ యువత సామాజికంగా రాజకీయంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జంగ శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం సభ్యులు కనకయ్య, మల్లేష్, మల్లయ్య, కుమార్, మహేష్, రమేష్, శంకర్, కొమురయ్య, రాజయ్య, అజయ్, యాదవులు పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లి రైతన్నకు దక్కిన అరుదైన గౌరవం

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :** వ్యవసాయ రంగానికి విశేష సేవలను అందించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ ఐవీ సుబ్బారావు పేరిట ప్రతి ఏటా అందించే రైతునేస్తం పురస్కారాన్ని ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గారంపల్లి శ్రీకాంత్ అందుకున్నారు. రైతునేస్తం 18వ వార్శికోత్సవం సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా ముప్పవరపు ఫౌండేషన్, రైతునేస్తంల సంయుక్త నిర్వహణలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో విశేష ప్రతిభ కనబరచిన శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ అధికారులు, అగ్రి జర్నలిస్టులను ఆదివారం శంశాబాద్‌లోని స్వర్ణభారతి ట్రస్ట్ కార్యాలయంలో అవార్డులతో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా రైతునేస్తం పురస్కారానికి ఎంపికైన శ్రీరాములపల్లి రైతు గారంపల్లి శ్రీకాంత్‌ను అవార్డుతో సత్కరించి ప్రశంసాపత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు. శ్రీరాములపల్లికి చెందిన యువరైతు శ్రీకాంత్ రైతులకు ఉపయోగపడే వివిధ రకాల వరిధాన్యాన్ని పండించి శాస్త్రవేత్తల మన్ననలను పొందడమేగాక ప్రాచీన శాస్త్ర పద్ధతిలో వ్యవసాయాన్ని సాగుచేసి వివిధ రకాల చిరుధాన్యాలను పండించి విక్రయించి రైతులకు ఆదర్శ ప్రాయునిగా నిలిచాడని కొనియాడారు. శ్రీకాంత్‌కు రైతునేస్తం ' పురస్కారం రావడం పట్ల శ్రీరాముల పల్లి గ్రామస్తులతో పాటు మండలంలోని ప్రజలు, రైతులు అభినందనలు తెలిపారు.



# కుల సంఘాల అభివృద్ధికి పాటుపడాలి

- ప్రభుత్వం చెరువులు,కుంటలు వేలం పద్దతి తీసివేయాలి
- మత్స్యకారులకు చెరువులు,కుంటలు చేపపిల్లలు ఉచితంగా అందజేయాలి
- మత్స్యకారుల సంఘాలకు హక్కులు కల్పించాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం వేలం పద్ధతి లేకుండా చెరువులు,కుంటలపై ఆధారపడిన మత్స్యకారుల సంఘాలకు హక్కులు కల్పించి,కుల వృత్తికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్స్యకారులను జీవన్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలు సకాలంలో పంపిణీ చేయకపోవడం, నాణ్యత లేకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. దళారులను తొలగించాలని, మత్స్యకార్మికుల సహకార సంఘాలకే నేరుగా నగదు బదిలీ చేయాలని జీవన్‌రెడ్డి అన్నారు.సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగించాలి. రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల సమయంలో మత్స్యకారులకు రాయితీపై వాహనాలు అందించి, నిలిపివేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించి, పథకాలు నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**తక్షణమే చెరువులు మరమ్మత్తు చేపట్టాలి...:** ఈ ఏడాది అతివృష్టితో తెగిపోయిన చెరువులు,కుంటలను వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రోళ్లవాగు, అరగుండాల ప్రాజెక్ట్ తెగిపోయి కోట్లాది రూపాయల మత్స్యకారుల సంపద కొట్టుకుపోయింది. మత్స్యకార్మికుల ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. చెరువులు,కుంటలపై ప్రభుత్వం దృష్టి సారించాలని,మరమ్మత్తులు చేపట్టాలని జీవన్‌రెడ్డి అన్నారు.కుల వృత్తులను ప్రోత్సహించాలని అన్నారు.

**సహకార సంఘాలతో కుల వృత్తులకు రక్షణ...:** రైతుభీమా పథకం కేవలం రైతులకే కాకుండా,రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద బలహీన వర్గాల ప్రజలందరికీ భీమా కల్పించాలి.కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలు,మైనారిటీలకు భీమా సౌకర్యం వర్తింపజేయాలని అన్నారు.

**3 ఎకరాల భూమి హామీ మరిపించి దళిత బంధు...:** సిఎం కెసిఆర్ దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్న హామీని మరిపించేందుకు దళిత బంధు ఇస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు.3 ఎకరాల భూమి విలువలో మూడోవంతు కూడా ఇవ్వడం లేదని అన్నారు.50వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి దళితబంధు,కళ్యాణలక్ష్మి పథకాలు అమలు చేస్తున్నారు. అన్ని విధాలుగా నష్టపోతున్నది బలహీన వర్గాల ప్రజలే నని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధులతో సమావేశంలో బీసి సబ్‌ప్లాన్ ఏర్పాటు తీర్మానం ప్రతిపాదనలకే పరిమితమైందని జీవన్‌రెడ్డి దుయ్యబట్టారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జగిత్యాల మండల అధ్యక్షుడు జున్న రాజేంధర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,మసర్ధి రమేష్,కాంగ్రెస్ మత్స్యకారుల విభాగం జిల్లా అధ్యక్షుడు తోపారపు రజనీ కాంత్, మత్స్యకారులు సంఘం నాయకులు పల్లికొండ రాజు,తోపారాపు రాజేంధర్, గుమ్ముల రాజేష్,గుమ్ములా జనార్ధన్, బింగీ రవి, శేఖర్, కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, రాధా కిషన్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, బీరం రాజేశ్, లైసెట్టి విజయ్, మహిపాల్ పాల్గొన్నారు.

## పిల్లలోని సృజనాత్మకతను పెంపోందించాలి





**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** పిల్లలోని సృజనాత్మకతను పెంపోందించే విధంగా బోధించాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు.సోమవారం శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో అర్ట్అండ్ క్రాఫ్ట్ పేర్ , స్వచ్ఛ సర్వేక్షన్ వ్యర్ధలతో వినూత్న కళావదర్శన కార్యక్రమాం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని పాఠశాలలో విద్యార్థులచే వ్యర్ధలతో వినూత్న కళాలను తయారు చేసే విధంగా పోటిలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.చెత్తను రోడ్లపై వేయరాదని అన్నారు. ఇంట్లో తడి,పోడి చెత్తను వేరు చేసేవిదంగా తెలియాజేయాలని అన్నారు. వేస్ట్ మెటీరియల్ తో వివిధ రకాల నమూనాలు తయారు చేసి ప్రదర్శించాడంతో విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడం జరగుతుందని అన్నారు.అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలలో మొదటి బహుమతి,రెండవ బహుమతి, మూడవ బహుమతులను విద్యార్థులకు అందజేశారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి కమిషనర్ సమ్మయ్యను శాలువతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాంత్,పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

- మూలవాగు పై తెగిపోయిన కాజ్‌వేల నిర్మాణాలు చేపట్టాలి - ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- మామిడిపల్లి-వట్టిమల్ల వరకు కాంగ్రెస్‌పార్టీ పాదయాత్ర



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విలఫలమైందనీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.సోమవారం రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి నుండి వట్టిమల్ల గొల్లపల్లి వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్రను కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీవన్‌రెడ్డి మాట్లాడారు. గతంలో వేములవాడకు విచ్చేసిన సీఎం కేసీఆర్ రాజన్న మెట్ల సాక్షిగా ప్రతి యేడాదికి ఆలయ అభివృద్ధికి వంద కోట్లు మంజూరు చేస్తామని హామి ఇచ్చి,ఏళ్లు గడుస్తున్నప్పటికి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. మూలవాగు,పెంటివాగుల పై తెగిపోయిన కాజ్‌వేల నిర్మాణాలను వెంటనే చేపట్టి, ప్రజలు పడుతున్న కష్టాలను దూరం చేయాలన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేళ్లు గడిచినప్పటికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ హయంలో చేపట్టిన అభివృద్ధి పనులే తప్ప, అధికార పార్టీ చేపట్టిన పనులు కనిపించడం లేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబుకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఈ ప్రాంతమంతా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాను ఆర్‌అండ్‌డీ మంత్రి ఉన్న కాలంలో ఆది శ్రీనివాస్ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రవాణా సౌకర్యం కోసం అడుగగానే కోనరావుపేట మండలంలో మొత్తం 6 కాజ్‌వేల నిర్మించడం జరిగిందన్నారు. అవి గత యేడాది భారీ వరదలకు కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఎమ్మెల్యే, మంత్రి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ముంపు గ్రామాల సమస్యలను ఇప్పటి వరకు పరిష్కరించడం లేదన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయంలోనే ప్రాణహిత-చేవెళ్ల ద్వారా ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి పనులను సైతం చేపట్టామన్నారు. కాళేశ్వరం జలాలు కేసీఆర్ ఫాంహౌజ్ తప్ప వేరే ఎక్కడ పంటలు పండాయో టీఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు.అనంతరం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎనిమిదేళ్ల టీఆర్ఎస్ పాలనలో పల్లెలకు చేసిన అభివృద్ధి పనులు శూన్యమన్నారు. స్థానికంగా లేని ఎమ్మెల్యే రమేష్‌బాబుకు సమస్యలు చెప్పిన పరిష్కారం కావనీ, ఈ ప్రాంతం నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న అధికారులైనా ప్రజల కషనఆటలు పరిష్కరించడంలో ముందుండాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ పాదయాత్రంలో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ ఆదిశ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు నాగుల సత్య నారాయణగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు జగన్‌రెడ్డి, చేపూరి గంగాధర్, రుక్మిణి, గోపాల్, తాళ్లపల్లి ప్రభాకర్, నందయ్యగౌడ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

- జడ్పీ చైర్మన్ పుట్ట మధు



**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ కుల వృత్తులు చేసుకునేవారికి అన్నివిధాలుగా సహాయసహాకారాలను అందిస్తు వారిని ముందుకు తీసుకపోతున్నాడని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మత్సకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం వందశాతం సబ్సిడీపైన అందించిన రొయ్యపల్లలను ఆయన గోదావరినదిలో వదిలారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దీనిలో భాగంగానే మత్సకారులకు రోయ్యపిల్లలు, చేపపిల్లలను వందశాతం సబ్సిడీపైన అందిస్తుందని అదేవిధంగా యాదవులకు మేకలు, గొర్రెలను అందిస్తుందన్నారు. ఈ సంపదద్వార ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారని ఆయన అన్నారు. మత్సకార సంఘాల ప్రతినిధులు అధికారులతో సమన్వయంగా ఉంటూ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఫలితాలను తీసుకరావాలన్నారు. అదేవిధంగా చేపపిల్లలను పట్టుకునే విధానంలో టెక్నాలజీని ఉపయోగించే విధంగా ముందుకు రావాలన్నారు. రిజర్వేషన్ల ద్వార రాజకీయంగా ఎదిగిన వారు వారి కులాలను అభివృధిలోకి తీసుకవచ్చే విధంగా కృషిచేయాలన్నారు. ప్రజల సోమ్ముతో జీతాలు తీసుకునే అదికారులు భాద ్యతాయుతంగా పనిచేయాలన్నారు. మత్ససంపదతో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉంటాయన్నారు. వీటి ద్వార మత్సకారులు ఆర్థికంగా బలోపేతం కావలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత శ్రీనివాస్, కౌన్సిలర్లు పాపారావు విజయలక్ష్మి, కాయితి సమ్మయ్య, వికె రవి, గర్రెపల్లి సత్యనారయణ, నక్క నాగేంద్ర శంకర్, కుర్రు లింగయ్యతో పాటు మత్సకార సంఘం నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తాచాటిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ఈనెల 20న హైదరాబాద్‌లోని శివాస్ ఫంక్షన్ హాల్ అన్నోజిగూడలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా మేడ్చల్ చీఫ్ ఆర్గనైజర్ గోవింద్ ఆద్వర్యంలో నిర్వహించిన 36వ జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలలో మెట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన జెకెఎఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 28మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా మెట్‌పల్లి కరాటే విద్యార్థులు కటాస్, స్పైరింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో 10 బంగారు పథకాలు, ద్వితీయ స్థానంలో 4 వెండి పథకాలు, తృతీయ స్థానంలో 13 కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన కరాటే విద్యార్థులకు తెలంగాణ ప్రధాన శిక్షకులు రాపోల్ సుదర్శన్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, పథకాలు అందజేశారు. వివిధ రాష్ట్రాల నుండి 1000 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నట్లు జిల్లా ప్రదాన శిక్షకులు ప్రవీన్‌కుమార్, మండల ప్రధాన శిక్షకులు వంశీనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయినపల్లి కొండల్‌రెడ్డి, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ గోవింద్, తెలంగాణ ప్రధాన కరాటే శిక్షకులు రాపోల్ సుదర్శన్, జిల్లా ప్రధాన శిక్షకుడు మాస్టర్ ప్రవీణ్‌కుమార్, మాస్టర్ వంశీనాయుడు, కరాటే మాస్టరుల పవన్‌కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్కులోని ఇందిరమ్మ కాలనీలో 1500 మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చారని ఇల్లు నిర్మించుకోవడానికి హౌసింగ్ బోర్డును సైతం ఏర్పాటు చేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరిగాయని హౌసింగ్ బోర్డును ఎత్తివేశారు. అప్పటి నుండి 1500 మందికి ఎలాంటి లోన్స్ అవకాశం లేక ఇండ్లు కట్టుకోలేదు. వీళ్లంతా ఎస్సీ, ఎస్టీ బీసీ పేద వర్గాల ప్రజలేనని, కొంతమంది అప్పులు చేసి పునాదుల వరకు మరికొందరు లెంటర్ లెవెల్ వరకు కట్టుకున్నారని తెలిపారు. ఇల్లు కట్టుకోవడానికి వేలాది రూపాయలు అప్పులు చేసి పునాదుల వరకు లేపితే అప్పులకు అప్పులై పేదలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూంలో కూడా అర్హత కోల్పోయారని, పట్టాలు ఉండడం వల్ల డబుల్ బెడ్‌రూంలు వీరికి రావడం లేదన్నారు. దీంతో ఇండ్లు నిర్మాణం చేపట్టలేక కిరాయి ఇండ్లలో ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నిత్యావసర ధరలు పెరగడంలో పాటు ఇల్లు కట్టుకోవడానికి సిమెంట్ సలాకా, ఇసుక, కంకర ధరలు పెరగడంతో ప్రభుత్వం మూడు లక్షలు ఇస్తామంటే సరిపోయే పరిస్థితి లేదని, అందువల్ల ఒక్కొక్క లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ నెల 24వ తేదీన సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులతో మాట్లాడడానికి వస్తున్నారని, పట్టాలు పొందిన లబ్ధిదారుల సమస్యలు విని జిల్లా కలెక్టర్‌తో, రాష్ట్ర మంత్రి కేటిఆర్‌తో మాట్లాడి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు వచ్చే విధంగా పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ నెల 22, 23వ తేదీలలో లబ్ధిదారుల వివరాలను సిపిఐ సిరిసిల్ల కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందని, లబ్ధిదారులు పట్టా జిరాక్సుతో సిపిఐ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ జిల్లా నాయకులు అంతం రవి, మంచికట్ల రమేష్, నాగరాజు శంకరయ్య, బాలవ్వ, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు నాగారపు దేవేందర్ ముదిరాజ్ సోమవారం జెండా ఆవిష్కరించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ముదిరాజ్ సంఘం మండలశాఖ అధ్యక్షుడు వీరబోయిన రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రమేష్, సహకార సంఘం మండల అధ్యక్షుడు నాగారపు దేవేందర్‌లు మాట్లాడుతూ ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం పురస్కరించుకొని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామ గ్రామన తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించినట్లు తెలిపారు. ముదిరాజ్‌లు ఐక్యతతో ముందుకు సాగినప్పుడే ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు వెళ్తారని సూచించారు. ముదిరాజ్‌ల ప్రధాన డిమాండ్ అయిన బిసిడి గ్రూప్ నుండి బిసి ఏ గ్రూప్‌లకు మార్చాలని ముదిరాజ్ సంఘం నాయకులు వేసిన పిటిషన్ స్వీకరించిన సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ కమిషన్ ఏర్పాటు చేసి బిసిడి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి ముదిరాజ్‌లను మార్చితే ఏ విధంగా ఉంటుంది, మార్చడానికి అవసరమైన విధివిధానాలను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించాలని చెప్పడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో బీసీ కమిషన్ నివేదికను తయారు చేస్తున్నట్లుగా, అతి త్వరలోనే ముదిరాజ్‌లు శుభవార్త వింటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దండవేణి లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్ శివంది దేవయ్య, మండల ప్రధాన కార్యదర్శి శాత్రబోయిన లక్ష్మణ , రైతుబంధు సమితి మండల కన్వీనర్ ద్యానబోయిన రాజేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు కర్నాల శ్రీనివాస్, వీరబోయిన రాజయ్య, పిట్టల నర్సయ్య, గొట్టిముక్కల కిషన్, దండవేని మీను, కోడె శ్రీను, పాల్గొన్నారు.



## యువ సమ్మేళనానికి యువత తరలి రావాలి

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

నైజాం అరాచక పాలన నుండి తెలంగాణ (హైదరాబాద్ సంస్థానం) విముక్తి పొంది, 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రజలు నిజమైన స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ సమయంలో తెలంగాణ యువతకు నిజమైన గత చరిత్రను తెలియజేయాలనే సదుద్దేశంతో ఈ నెల నవంబర్ 29వ తేదీన సాయి మణికంఠ ఫంక్షన్ హాల్, కరీంగనర్ రోడ్, సిరిసిల్లలో యువ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది కావున 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు ఉత్సాహంతో తరలి రావాల్సిందిగా కోరుతున్నామని ఈ కార్యక్రమానికి సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ప్రధానవక్తగా అపా ్వల ప్రసాద్ రానున్నారు. చరిత్ర తెలిసినవారే చరిత్ర సృష్టించగలుగుతారని యువతకు పిలుపునిస్తున్న యువ సమ్మేళనంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నామని, నైజాం విముక్తి స్వాతంత్ర్య అమృతోత్సవాల ఉత్సవ సమితి జిల్లా కార్యదర్శి తోట ధర్మేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దరంసోత్ ప్రకాష్ నాయక్, కిట్టు, అల్లే బాబు, భూపతి, మల్లేశం, శ్రీను, శంకర్, బాలయ్య ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అడ్వకేట్ సొసైటీ ఆర్టిఐ, హెచ్ఆర్‌సి మండల అధ్యక్షుడిగా మెంగని రాజు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన మెంగని రాజును అడ్వకేసి సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, మానవ హక్కుల సాధనలో భాగంగా సొసైటీ ద్వారా ముస్తాబాద్ మండల అధ్యక్షుడిగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు కావలసిన సమాచారం అధికారులను అడిగినపప్పుడు ప్రజలకు అధికారులు సరైన సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసినప్పుడు మా దగ్గరకు వచ్చి నేరుగా కలవవచ్చని సొసైటీ ద్వారా మావంతు సహాయం ప్రజలకు చేస్తామని పేర్కొన్నారు. ఆ సమస్యకు సంబంధించిన శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర న్యాయం చేయుటకు తమవంతు ప్రయత్నం చేస్తానని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని సంస్థ అందించే సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సమస్యలు మా దృష్టికి తేవాలనుకున్నప్పుడు సెల్ ఫోన్ నెంబర్ 9441211064లో సంప్రదించాలని సూచించారు. అడ్వకేసి సొసైటీ వారు నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు అడ్వకేసి సొసైటీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.




## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం



గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర భంగా ర్యాలీ నిర్వహించి నా అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తునికి మల్లయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల హక్కులను సాధించుకోవాలని కోరారు. బీసీ డీ నుండి బీసీ ఏకు మార్చే విధంగా ప్రతి ఒక్కరూ పోరాట ప్రతిమను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. అలాగే చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇస్తున్నట్లుగా మత్స్యకారులకు కూడా పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని మత్స్యకారులకు గతంలో ఇచ్చినట్లుగా వలలు, తెప్పలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

గంభీరావుపేట మండల కేంద్రంలో పది మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పట్టణ అధ్యక్షుడు



పెద్దవేణి వెంకటయాదవ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని తెలిపారు. చెక్కుల మంజూరు పట్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాపగారి వెంకట్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ హైమద్, వైస్ ఎంపీపీ లత, పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్, నాయకులు ఆనందం, అంజయ్య, రాజనర్సు, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీసీతారామస్వామి ఆలయ అనుబంధ ఆలయాలు అయిన ఆంజనేయస్వామి, బ్రహ్మసూక్తం కలిగిన శివాలయం పునరుద్ధరణలో భాగంగా కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు స్వామివారికి మహాసంప్రోక్షణ, అన్నపూజ తదనంతరం మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయాల పునర్నిర్మాణం పురస్కరించుకొని విరాళాలు అందించిన భక్తులు పునర్నిర్మాణానికి సహకరించినవారందరూ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సాగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## చెల్లి వెంట పడుతున్నాడని కోపంతో యువకుడి గొంతు కోసి హత్య చేసిన అన్న అరెస్టు

**-- కేసు వివరాలు వెల్లడించిన ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐ రామచంద్ర రావు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తన చెల్లిని ప్రేమించానని వెంటపడుతున్నాడనే అనుమానం పెంచుకుని కోపంతో అన్న జీడి శివరామకృష్ణ అలియాస్ చిరంజీవి తన బంధువైన మంద సంతోష్ అనే యువకుడిని కత్తితో గొంతు కోసి అతికిరాతకంగా హత్య చేయగా నిందితుడు మంద శివకృష్ణ అలియాస్ చిరంజీవిని సోమవారం జమ్మికుంట పోలీసులు అరెస్టు చేసినట్లు ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి, జమ్మికుంట సిఐ కె. రామచంద్ర రావు తెలిపారు. ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐ రామచందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లికి చెందిన మంద సంతోష్ (28), మోత్కుల గూడెంకు చెందిన జీడి శివకృష్ణ బంధువులు, వీరు పెయింటింగ్ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సంతోష్ గతంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. సంతోష్ మళ్ళీ శివకృష్ణ అలియాస్ చిరంజీవి చెల్లెలితో ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. ప్రేమికుల ఇద్దరు కలిసి బయటికి వెళ్ళి పోయారు. తన చెల్లెలు అదృశ్యమైందని శివరామకృష్ణ అక్టోబర్ 24న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారణ జరుగుతున్న క్రమంలో సంతోష్ ఆమెతో జమ్మికుంటకు తీసుకువచ్చారు. వీరి చెల్లెలు ఫ్రెండ్ ఇంటికి హైదరాబాద్‌కు వెళ్లానని తెలపడంతో కేసు వాపస్ తీసుకున్నారు. వీరి ప్రేమ వ్యవహారం తెలిసి శివకృష్ణ అతని తండ్రి జీడి రవి చిన్నాన్న జీడి కుమార్‌లు వినాయక నిమజ్జనం రోజు మడిపల్లి కెనాల్ వద్దకు తీసుకువెళ్ళి తన చెల్లి జోలికి రావద్దని ఇంకోసారి ప్రేమ పేరుతో తన చెల్లి జోలికి వస్తే కూడా తన చెల్లెలితో సఖ్యతగా ఉంటున్నాడని తన ఇంటి చుట్టూ తిరుగుతున్నాడని శివకృష్ణ అనుమానించాడు. ఏ విధంగానైనా సంతోష్‌ని అడ్డు తొలగిస్తేనే తన చెల్లి పీడ విరగడవుతుందని శివకృష్ణ రవి కుమార్ భావించారు. ఈ నేపథ్యంలో అతను బుధవారం మరో ముగ్గురితో కలిసి పెయింటింగ్ పనులు పూర్తి చేసుకుని రాత్రి గాంధీ చౌరస్తాలో గల సోహాన్ వైన్స్ పర్మిట్ రూంలో నలుగురు మద్యం సేవిస్తుండగా అదే సమయంలో సంతోష్ వారికి ఫోన్ చేయగా మందు తాగడానికి రమ్మని పిలిచారు. ఇదే అదనుగా భావించి అక్కడికి వచ్చి వారితో మద్యం సేవిస్తుండగా బాత్‌రూంకని చెప్పి వెళ్ళిన శివకృష్ణ తన తండ్రి రవి చిన్నాన్న కుమార్‌లతో ఈ విషయం చెప్పగా ఎలాగైనా సంతోష్‌ని చంపాలని మేము చౌరస్తా చుట్టుపక్కలలో కాపు కాస్తామని చెప్పగా శివకృష్ణ మద్యం సేవిస్తున్న సంతోష్ వద్దకు వచ్చి ఆకస్మాత్తుగా కత్తితో అతని గొంతు కోసి హత్య చేసి పారిపోయాడు. హత్య చేస్తున్న క్రమంలో నిందితుడు శివకృష్ణకు కూడా వేళ్ళకు గాయాలు కావడంతో ఒక ఆర్ఎంపి డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేసుకుని పరారయ్యాడు. ఆ రోజు నుండి తప్పించుకుని తిరుగుతున్న సంతోష్ వద్ద డబ్బులు అయిపోగా సోమవారం తన ఇంటికి జమ్మికుంటకు రావడంతో పక్కా సమాచారం మేరకు జమ్మికుంట సిఐ రామచంద్ర రావు నిందితున్ని అదుపులోకి తీసుకుని హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకట రెడ్డితో పాటు జమ్మికుంట సిఐ రామచంద్ర రావు, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రావు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణ శాఖ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్‌సి కాలనీలలో బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బస్తీ సంపర్కం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ జాడి బాలారెడ్డి హాజరై ఇంటింటికి మోడీ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. మోడీ యొక్క సంక్షేమ పథకాలు సుకన్య సంవృద్ధి యోజన పథకం ద్వారా 10 సంవత్సరాల లోపు బాలికలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆఫీస్‌లో తపాలా కార్యాలయంలో నాలుగు సంవత్సరాల పాటు జమ చేయాలని 21 సంవత్సరాల వరకు 6లక్షల పై చిలుకు అమ్మాయికి వస్తుందని అన్నారు. అలాగే కోవిడ్ 19 కరోనా మహమ్మరి నుండి కాపాడడానికి దేశంలోని 135 కోట్ల మందికి వ్యాక్సీనేషన్ అందించిన ఘనత, ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తున్న ఘనత నరేంద్ర మోడీదేనని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత దళితులను అనేక రకాలుగా మోసాలు చేస్తున్నాడని, 10 లక్షల రూపాయలు దళిత బంధు ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దళితులను మోసం చేసినట్లేనని అదేవిధంగా మూడెకరాల భూమి ఇస్తానని, ఉద్యోగాలు ఇస్తామని ఫీజు రియింబర్స్‌మెంట్ ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇలా రకరకాలుగా దళితులను కేసీఆర్ మోసం చేస్తున్నడని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, ఎస్‌సి మోర్చా జిల్లా కార్యదర్శి ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, ఠాగూర్ రాకేష్, బూరుగుపల్లి రాము, బండి వెంకటేష్, గొల్ల బాలకృష్ణ, మంద రమేష్, బండారి శ్యాం కుమార్, వెంకటేష్, బోడ రమేష్, పూజారి వెంకన్న, వసునూరి రమేష్, కొంద్ర తిరుపతి, సులోచన, కనుమల్ల లక్ష్మి, మైస భాగ్య, తిరుపతి, శివ శంకర్, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వాహనాలను వదలడం లేదని బాధితుడి ఆత్మహత్యాయత్నం

*మల్యాల, ప్రభాత వార్త:*

పోలీసులు స్వాధీనం చేసుకున్న తమ వాహనాలను తిరిగి ఇవ్వడం లేదని ఆరోపిస్తూ సోమవారం మల్యాల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓ యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ సంఘటన ఇది. కొండగట్టు ఘాట్ రోడ్డుపై ప్రయాణికులను చేరవేసే టాటా ఏసి నడుపుతున్న బలవంతపూర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ రవి అనే అన్నదమ్ములకు సంబంధించిన విషయంలో కొండగట్టు టాటా ఏసి డ్రైవర్ల అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం మేరకు సదరు వ్యక్తి అనారోగ్యంతో వికలాంగుడు కావడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని సంఘంలో చర్చించడం జరిగిందని తెలిసింది. ఈ క్రమంలో యూనియన్ సభ్యులకు బాధితులు ఈశ్వర్ రవి ల మధ్య శుక్రవారం గొడవకు దారి తీయగా మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇరు వర్గాలపై ఎస్ఐ చిరంజీవి కేసు నమోదు చేశారు. కాగా ఈ కేసును సంబంధించి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రత్యేక తనిఖీలో ఈశ్వర్ రవి మరోక వ్యక్తికి సంబంధించిన వాహనాలు కాగితాలు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించారు. వెహికల్ ఇన్స్పెక్టర్ తనిఖీలకై సిఫార్సు కూడా చేశారు. కాగా బాధితులు ఈశ్వర్ రవిలు సోమవారం ఉదయం పురుగుల మందు సీసా పట్టుకుని వచ్చి తమ వాహనాలను పోలీసులు స్టేషన్‌లోనే ఉంచి వదిలిపెట్టడం లేదని అంబేద్కర్ విగ్రహం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా రవిని వెంటనే స్థానికులు ఆటోలో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. కాగా ఇరు వర్గాలపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.



## జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభును సన్మానించిన జర్నలిస్టులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)ను ఇల్లందకుంట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈనెల 13న ఢిల్లీలో జరిగిన



బహుజన సాహిత్య అకాడమీ సమావేశంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అంబాల ప్రభాకర్ (ప్రభు) జాతీయ కళా రత్న అవార్డు అందుకున్న సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభు ఒక కళాకారుడే కాకుండా జర్నలిస్టు అని గత 22 సంవత్సరాలుగా పనిచేస్తూ జర్నలిస్ట్ సంఘానికి నాయకుడిగా ఉండడమే కాకుండా కలల రంగంలో, స్పోర్ట్స్ రంగంలో తనదైన శైలిలో ప్రతిభను కనబరుస్తూ మన ప్రాంతానికే కాకుండా జిల్లా, రాష్ట్రానికి అన్ని రంగాలలో పేరు తీసుకుని వస్తున్నాడని అభివర్ణించారు. రాబోయే రోజుల్లో ప్రభు మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పైడిపల్లి భీమన్న, ప్రధాన కార్యదర్శి మడిపల్లి రమేష్, జక్కె బాలరాజ్, వడ్లూరి భాస్కర్, శ్రీనివాస్, రాజేశం, ప్రభాకర్, మధు, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజ్ దినోత్సవం

**-- గ్రామ గ్రామాన రెప రెపలాడిన ముదిరాజ్ జెండాలు**

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

ప్రపంచ ముదిరాజ్ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం శంకరపట్నం మండలంలో ముదిరాజ్ కులస్థులు ఘనంగా జెండాలు ఎగురవేసి గ్రామ గ్రామాన పండుగ చేసుకున్నారు. కాగా అన్ని గ్రామాల్లో ముదిరాజ్ కులస్థులు జెండాలు ఎగురవేసి బైక్‌పై ర్యాలీని నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావుకు వినతి పత్రాన్ని అందజేసి ముదిరాజ్ మండల అధ్యక్షులు కీసర సంపత్ మాట్లాడుతూ.... ముదిరాజులకు విద్య, ఉద్యోగం పరంగా అన్యాయం జరుగుతుందని అన్నారు. ముదిరాజులకు బిసి – డి నుండి బిసి – ఏ కు మార్చాలని కోరారు. మృత్స్య సంపద దోపిడి నివారణకు ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని ముదిరాజ్ కుటుంబాల అభివృద్ధికి 1000 కోట్లతో ఒక ప్రత్యేకమైన ప్యాకేజీ ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్దపాక మాజీ ఎంపిటిసి, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు భూమ సంపత్, ముదిరాజ్ మహసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘం, గ్రామ శాఖ అధ్యక్షులు నూనె రవి, గూళ్ళ పాపయ్య, భూమ రవీందర్, రెడ్డి నరేందర్, పప్పు ప్రభాకర్, రెడ్డి ఐలయ్య, సదయ్య, రవీందర్, రాజయ్య, శ్రీనివాస్, రాజయ్య, పోషాలు, సమ్మయ్య, తిరుపతి, రాణవేణి కనకయ్య, పూదరి తిరుపతి, కొమురయ్య, ముదిరాజ్ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ జమ్మికుంటగా మార్చాలి

**-- తడి, పొడి చెత్తపై అవగాహన**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణాన్ని స్వచ్ఛంగా మార్చాలని జమ్మికుంట మున్సిపల్ అధికారులు కోరారు. జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లో గృహ వాసులకి తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. సోమవారం స్వచ్ఛ




సర్వేక్షన్ 2022 – 23లో భాగంగా తడి, పొడి చెత్త ప్రతి ఇంటి నుండి వేరు చేయాలని, వేరు చేసిన తడి, పొడి చెత్తను వాహనానికి అందించి జమ్మికుంట ను స్వచ్ఛ జమ్మికుంటగా మార్చాడానికి కృషి చేయాలని మున్సిపల్ అధికారులు పట్టణ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్‌లతో పాటు మున్సిపల్ అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతిని పట్టించుకోని ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మావల మండల కేంద్రానికి చెందిన దళిత జాతికి చెందిన మాదిగలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే జోగురామన్నను దళిత బంధు అర్హులైన వారికి రూ.10లక్షలు సహాయం చేయాలని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆదిలాబాద్ జిల్లా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గాలిపెల్లి నాగన్న ఆధ్వర్యంలో 30 కటుంబాలకు సంబంధించిన మాదిగ జాతి వాళ్లు అక్కడికి వెళ్లి కలవడానికి వెళ్లగా ఎమ్మెల్యే వారిని పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై మాదిగ జాతి సోదరులు కృంగిపోతున్నారు. మాదిగలను పట్టించుకోకుండా రజక సంఘం వాళ్లకు 11గంటలకు వస్తే వాళ్లను కలిసి మాదిగ వాళ్లను కలవకుండా వెళ్లిపోవడం చాలా బాధాకరంగా ఉందని పలువురు మాదిగ జాతి వాళ్లు వాపోతున్నారు. ఓట్ల కోసం మా ఇంటి చుట్టూ తిరిగిన ఎమ్మెల్యే ఈ రోజు ఇలా ప్రవర్తించడం పట్ల దళితులు జీర్ణించుకోలక పోతున్నారు. మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి నాగన్న మద్దతు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి దళితబంధు అందించి పేదల సంక్షేమాన్ని కృషి చేయాలని, లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు.

## భగత్‌సింగ్ నగర్ పేదలపై కరెంట్ చార్జీల భారం తగ్గించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



నిరుపేదలు నివాసం ఉంటున్న భగత్ సింగ్ నగర్ కాలనీలో సైతం నెల వారి కరెంట్ బిల్లులు వేలల్లో వస్తున్నాయి. నెలకు రూ.1500 నుంచి రూ.2000 వరకు వస్తున్నాయని సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఈ జాడే ఉత్తమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడారు. వెంటనే అదనపు చార్జీలు ఉపసంహరించుకోవాలని, డెవలప్మెంట్ చార్జీలు రద్దు చేయాలని, నిలిపి వేసిన కరెంట్ మీటర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు శాఖ కార్యదర్శి అన్నమొల్ల పోసాని, నాయకులు పూసం షాయాబాయి, ఎస్ రేణుక, ప్రభు, మోహన్ పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న వద్ద పీఏగా విధులు నిర్వహిస్తున్న అనిల్‌కుమార్ తండ్రి సోమవారం ఉదయం టెండర్ కాలనీలో గల వారి స్వగృహంలో హతట్టుగా మరణించడంతో ఎమ్మెల్యే జోగురామన్నకి విషయం తెలియగానే హుటాహుటిన వారి కాలనీకి చేరుకొని అనిల్‌ను పరామర్శించారు. అనంతరం ఇంటి వద్ద నుంచి గడియాల్ శ్మశానఘాట్ వరకు నిర్వహించిన అంత్యక్రియల్లో చివరి వరకు వెళ్లి సంతాపాన్ని ప్రకటించారు. అంత్యక్రియల్లో జరగాల్సిన కార్యక్రమాలను ఎమ్మెల్యే దగ్గరుండి లాంఛనంగా జరిపించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, వైస్ చైర్మన్ జహిర్ రంజాని, పట్టణ అధ్యక్షుడు అజయ్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని కోసాయి గ్రామానికి చెందిన కొడప జ్యోతిరామ్ (టీచర్)తల్లి మర ణించిన విషయం తెలు సుకున్న గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మర ణానికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారితో పాటు మడావి కాంతరావు, మడావి రేవంత్, అన్నెల ఆకాష్, రాము పటేల్, బాపురావు, కాంతరావు, పూర్ణచందర్ ఉన్నారు.

## దరఖాస్తుల పత్రాల పరిశీలన

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని చిన్న బుగ్గారంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. బుగ్గారం గ్రామంలో పోడు భూములు సర్వే కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులు, ఈ భూములను యంత్రాంగం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. సర్వేను నిర్వహించి పూర్తి చేశారు. గ్రామ సర్పంచ్ గ్రామ సభ నిర్వహించి దరఖాస్తుల పరిశీలనతో పాటు సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుభాష్, ఫారెస్ట్ బీట్ అధికారి గంగామణి, సెక్రటరీ కిషోర్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**: మున్సిపల్ చైర్మన్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఓపెన్ జీంలు, ట్రీ పార్కులను ఏర్పాటు చేస్తూ అందుబాటులోకి తీసుకు వస్తున్నామని, ఇప్పటికే పట్టణంలోని 18 వార్డుల్లో ఓపెన్ జీంల ఏర్పాటు పూర్తయిందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 12వ వార్డు పరిధిలో గల న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన ఓపెన్ జీఎంను స్థానిక కౌన్సిలర్ పవన్‌నాయక్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిథులను స్థానికులు శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా అవకాశం ఉన్న వార్డుల్లో ఓపెన్ జీంలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పవన్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్లు అశోక్ స్వామి, లక్ష్మణ్, నాయకులు రుక్మాకుమార్‌రెడ్డి , కలీం పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష సాధనకై నిరంతరంగా శ్రమించాలి

**- వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీహరి**

ముధోల్, ప్రభాతవార్త :



విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష సాధనకై నిరంతరంగా శ్రమించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తిరునగరి శ్రీహరి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని బసవ గార్డెన్‌లో ఆనందిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాడేకర్ లక్ష్మణ్, మిత్రబృంధం ఆధ్వర్యంలో సమగ్ర వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఏదైనా సాధించడం కోసం గొప్ప గొప్ప కలలను కనాలని సూచించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి, సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్, ఎస్సై తిరుపతి, ఎంపిటిసి దేవోజి భూమేష్, గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మెన్ కడారి నరేష్, బాసర జడ్పిటిసి వసంత రమేష్, మండల విద్యాధికారి మైసాజి, మున్నూరుకాపు సంఘం నాయకులు రోల్ల రమేష్, హనుమాండ్లు, భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థల వ్యవస్థాపకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోషకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని దర్శన్ జిన్నింగ్ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఏఎంసీ చైర్మన్ దావుల భోజన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా దావుల భోజన్న మాట్లాడుతూ తూకంలో ఎటువంటి అవకాశాలు ఉండకూడదని, తేమ శాతాన్ని సరైన పద్ధతిలో పరీక్షించాలని, రైతులకు ఎటువంటి అన్యాయం జరగకూడదని తెలిపారు. తేమ పద్ధతుల్లో గాని సరైన విధంగా చూసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.

## కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కుమారి గ్రామానికి చెందిన కౌలు రైతు అలకంటి శ్రీనివాస్ అప్పుల బాధతో మనస్థాపానికి గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బలరాంతో పాటు డోకురు భోజన్న, ఉమేశ్,నాయిడి ప్రశాంత్, భీముడు, సుధీర్, రాజశేఖర్, మణికంఠ గ్రామస్తులు ఉన్నారు.

## పేదల చికిత్స కోసమే సీఎం రిలీఫ్ ఫండ్

**- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

లోకేశ్వరం, ప్రభాతవార్త :



అనేక రకాల వ్యాధులతో, అనారోగ్యాలతో బాధపడుతున్న పేదల కోసమే సీఎం రిలీఫ్ పండ్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామానికి చెందిన బి.లక్ష్మణ్, బి.ముత్యం అనారోగ్యాలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైనవి బి.లక్ష్మణ్‌కడు 18000, బి.ముత్యంకు 60000 రూపాయల చెక్కులను సోమవారం ఆయన అతిథి గృహంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్తాగౌడ్, తెరాసా నాయకులు అందకూర్ బుచ్చన్న, సాయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక భవనానికి భూమిపూజ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయం సమీపంలో అగ్నిమాపక భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భూమి పూజ చేశారు. ఇరువై ఎనిమిది లక్షల వ్యయంతో ఈ భవనానికి నిధుల మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అంబటి రజిత, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, టిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, డివిజనల్ ఆఫీసర్ టి. వెంకన్న, అసిస్టెంటు జిల్లా ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్, మానకొండూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎల్.ఎఫ్. రవిందర్, ఎల్.ఎఫ్. జి. రవీందర్, చొప్పదండి ఫైర్ సిబ్బంది, పలువురు టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థి లోకం పోరాటాలకు సిద్ధం కావాలి

### - ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్

చొప్పదండి ప్రభాతవార్త:



నూతనవిద్యా విధానం రద్దుకు, భగత్ సింగ్ నేషనల్‌ఎంప్లాయిమెంట్ గ్యారంటి యాక్టు బిల్లు కోసం జరిగే చలో డిల్లీ కార్యక్రమం పోస్టర్‌ను చొప్పదండి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కాశయికరణ చేయాలని చూస్తుదని నూతన విద్యా విధానం తీసుకువచ్చి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలనే కుట్రలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా గల్లి నుండి డిల్లి వరకు విద్యార్థి లోకం పోరాటాలకు సిద్ధంకావాలని అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగుల ఓట్లు గుంజుకున్న బిజేపి ఉద్యోగాల ఉసే ఎత్తకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు భగత్‌సింగ్‌నెషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటి యాక్టు బిల్లు తీసుకువచ్చి నిరుద్యోగులను ఆదుకోవాలని లేకుంటే నిరుద్యోగుల ఆగ్రహానికి బిజేపి ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ నెల 25న డిల్లీలో జరిగే పార్లమెంట్‌మార్చి జయప్రదం చేయాలని విద్యార్థి, యువతకు మచ్చ రమేష్ పిలుపునిచ్చారు.

## రాజకీయాన్ని శాసించే స్థాయికి ముదిరాజులు ఎదగాలి

### - పిఎంకెఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జనాభాలో అధిక శాతం ఉన్న ప్పటికీ ముదిరాజ్ సమా జానికి రాజకీయంగా, ఆర్థి కంగా, ఉపాధి కల్పన పరంగా ప్రాధాన్యత లభించ డం లేదని ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు పుస్థెం శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాల్లు కారుపాక సరోజ, జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, గౌరవ సలహాదారు కలవేన రాజేశం, జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్, యువజన శాఖ జిల్లా అధ్యక్షుడు రేగుల శ్రీనివాస్, ఎర్రం రాజు, కొమురయ్య, కలవేన కుమారస్వామి, ముత్యాల వీరాస్వామి తదితరులున్నారు.

## క్రమశిక్షణ-మంచి అలవాట్లతో వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచ్చు

### -ప్రముఖ సైకాలజిస్టు అడ్డిగ శ్రీనివాస్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కుస్థాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని ప్రముఖ సైకాలజిస్టు అడ్డిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య, మంచి అలవాట్లతో కూడిన పనులను అలవరుచుకుంటే, వాటిని నిలకడగా పాటిస్తూ ముందుకు వెళ్తే జీవితంలో వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అట్టి వికాసం కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. తోటి వారిని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ విలువలను పాటించాలని, విలువలతోనే విదా ్యర్థులకి సమాజంలో కీర్తి, ప్రతిష్టలు ఉంటాయని విద్యార్థులు మోబైల్స్‌ను వాడరాదని మొబైల్స్ వాడకం ద్వారా సమయం వృథా అవుతుందని అలాగే చెడు అలవాట్లు దగ్గర అవుతాయని తెలిపారు. అలాగే ఆరోగ్యం దెబ్బతింటుందని సెల్‌ఫోన్‌కు కేటాయించే సమయంలో పాఠ్యపుస్తకాలు చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు షాబాజ్, శ్రుతి, సునీత, గణేష్, లహరి, సంజనలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ఆలయానికి ఆలయ ట్రస్టు సభ్యులు హైకోర్టు సినియర్ న్యాయవాది వొడ్నాల శ్రీహరి ఆద్వర్యంలో యూఎస్‌ఏలో వైద్య వృత్తి లో స్థిరపడిన డా. భీమనాథుని లావణ్య - వేణుగోపాలస్వామిదంపతులు ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయలనువిరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ప్రవాస తెలంగాణ రాష్ట్రవాసులు ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి తమ వంతుగా మీ తరుఫున స్నేహితులు గాని, బంధువుల ద్వారా గాని ట్రస్టు సభ్యులను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు దండె లింగన్న, దూస రాము, గుర్రం ఇంద్రసేనారెడ్డి, కటుకం మహేష్, దూస లక్ష్మినర్సయ్య, సామల రాజన్న,ఒడ్నాల చంద్రశేఖర్, నర్సింబాబు, ఆనంద్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మైదంబండ, ముత్తారం గ్రామంలో సోమవారం ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైదంబండ గ్రామంలో ముదిరాజ్ కులస్థులు జెండా ఎగురవేశారు. అలాగే మండల కేంద్రంలో పెద్దమ్మ ఆలయం ఆవరణలో సర్పంచ్ తూటి రజిత రఫీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, ముదిరాజ్ కులస్థులు, ఉప సర్పంచ్ దేవనూరి సతీష్, మత్స్య శాఖ సొసైటీ కార్యదర్శి కుక్కల చంద్రమౌళి, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## క్వార్టర్ల ముందు తుమ్మల్లో పందుల, విషసర్పాల సావరం

### బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న కార్మికులు,కుటుంబాల సభ్యుల

రామగిరి, నవంబర్21, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి కార్మికులు నివసించే కార్మికుల క్వార్టర్ల ముందు అడవిని తలపించేలా తుమ్మలు పెరుగుతున్నాయి. దీంతో అందులో పందులతో, విషసర్పాల సావరంగా చేసుకొని కలియ తిరుగుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలోని క్వార్టర్లో నివసించే కార్మికుల కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిర మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని కార్మికులు నివసించే సెంటీనరీకాలనీలో గల ఎస్‌టీ2 క్వార్టర్స్ రాంనగర్ వేళ్ళు దారిలో చివరి జోన్1 లైన్ (రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో పక్క క్వార్టర్స చివరలో) క్వార్టర్లకు ముందు గల కాళీ స్థలంలో చిన్నపాటి అడవిని తలపించేలా పిచ్చిమొక్కలు, తుమ్మలు ఏపుగా పెరగడం జరుగుతుంది. దీంతో ఆ ప్రాంతంలో అనేక పందులు నిరంతరంగా సావరం చేసుకొవడంతో పాటు కలియ తీరుగుతున్నాయి. అదే విధంగా ఈ చిన్నపాటి అడవిల మారడంతో అనేక విషసర్పాలు సావరంగా చేసుకొని పెరుగుతున్నాయి. దీంతో కార్మికుల నివసించే క్వార్టర్ల నుంచి బయటకు రావాలంటే బిక్కుబిక్కుమంటూ కాలం వేళ్లదీస్తున్నారు. ఇప్పట్టికై సింగరేణి అధికారులు, సంబంధిత గ్రామా పంచాయితీ అధికారులు సమిష్టింగా కలిసి ఈ ప్రాంతంను శుద్ధిచేయాలని కోరుతున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కనీససౌకర్యాలు కల్పించాలి

### - వర్ధిల్లు తెలంగాణ ఎగ్జిక్యూటీవ్ ప్రసిడెంట్ జ్యోతిరెడ్డి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన ఉద్యమకారులను తెలంగాణ సాధన సమరయోధులుగా గుర్తించి వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని వర్ధిల్లు తెలంగాణ ఎగ్జిక్యూటీవ్ ప్రసిడెంట్ పి.జ్యోతిరెడ్డి కోరారు. సోమవారం వర్ధిల్లు తెలంగాణ ప్రతినిధుల బృందంతో ఆమె ఆర్డీవో వీరబ్రహ్మాచారిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఎన్నొ ఒడుదొడుకులు ఎదుర్కొని జైలుకు వెళ్లిన వారు ఉన్నారని వారిలో మంథని ప్రాంతం నుండి మహిళలు కూడ ఉన్నారని ఆమె అన్నారు. ఉద్యమకారులను గుర్తించే విధంగా ప్రభుత్వం వెంటనే బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం గుర్తించి ఉద్యమకారులకు నెలకు రూ.10వేల పెన్షన్,జాతీయ పండుగల సందర్బంగా గౌరవ ఆహ్వానం, బస్సుల్లో, రైళ్లలో ఉచిత ప్రయాణం, అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధిల్లు తెలంగాణ ప్రతినిధులు కొండేల మారుతి, భోగోజు శ్రీనివాస్, రామడుగు మారుతీరావు, మారుపాక శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో ఆడవాళ్లు మీకు జోహార్లు ప్రోగ్రాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల ఆవరణలో ఆడవాళ్లు మీకు జోహార్లు అనే టివి ప్రోగ్రాం సోమవారం జరిగింది. కార్యక్రమంలో బుల్లి తెర, వెండి తెర నటుడు రవి యాంకర్‌గా వ్యవహరించారు. విద్యార్థినీలతో అనేక కార్యక్రమాలు చేయించారు.



కార్య క్రమంతో కళాశాల ప్రాంగణం ఆలరించింది. ఈ కార్యక్రమంలో కళా శాల అధినేత అల్లంకి శ్రీనివాస్, అల్లంకి రజనీ, ప్రిన్సి పాల్ జె.రవీందర్, అధ్యాపక బృందం ఉన్నారు. ఈ సందర్భంగా యాంకర్ రవిని వారు ఘనంగా సత్కరించారు.

## కబ్జాభూమి కాదు- దళితుల ఇండ్లభూమి

**- చిరుమని దిగంబర్**

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*



తమ భూమిని కబ్జాచేశారని తమ భూమిని తమకు ఇప్పించాలని జోహార్‌పూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన సంగతి తెలిసిందే. కాగా ఆ భూమిని ఎవరు కబ్జా చేయలేదని జోహార్‌పూర్ గ్రామ కంఠంలోని సర్వేనెంబర్ 2/1ఎ, 2/1బి, 2/1సి/ఈ భూమిని దళితుల ఇండ్ల నిర్మాణం కోసం గతంలోనే ప్రభుత్వం మంజూరుచేసి పట్టాలు అందజేసిందని సర్పంచ్ కుమారుడు చిరుమని దిగంబర్ సోమవారం తహసిల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే తనపై తన బంధువులపై లేనిపోని నిరాధారణ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అలాగే వీలైనంత త్వరగా సదరు భూమిపై నిజానిజాలను బయటపెట్టి అసత్యపు అభియోగాన్ని మోపిన వారినోర్లు మూయించాలని తహసిల్దార్ సరితకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల తెరాసా సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్‌లోని బాయ్స్ ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ జితిన్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వజ్రం లాంటి వారని, వారు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదిగి చట్ట పరిధిలో జీవనం సాగిస్తారని అన్నారు.

మండల న్యాయ సేవా కమిటి అందరికి అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎవరికి ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉన్నా కమిటిని ఆశ్రయించాలని సూచించారు. ఎస్సై శంకర్ మాట్లాడుతూ బాలల కోసం పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక విభాగం ఉంటుందని, బాలల హక్కులకు ఎలాంటి భంగం కలిగిన తక్షణమే స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. న్యాయవాది వెంకట్ మహేంద్ర మాట్లాడుతూ బాలల కోసం 2015లో రూపొందించిన బాలల హక్కుల పరిరక్షణ పథకంలోని నాలుగు రకాల హక్కులు, సర్వైవల్ రైట్స్, డెవలప్‌మెంట్ రైట్స్, ప్రొటెక్షన్ రైట్స్, అనుబంధ చట్టాలైన లింగ నిర్ధారణ నిషేద చట్టం, ఉచిత నిర్బంధ చట్టం, బాల కార్మికుల నిషేద చట్టం, బాల్య వివాహాల నిషేద చట్టం మొదలైన చట్టాల గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. కౌన్సిలర్ రాజుర సత్యం మాట్లాడుతూ పాఠశాలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని, ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనను తిలకించారు. విద్యార్థుల లక్ష్యాలను మెజిస్ట్రేట్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నెల్లి శ్రీనివాస్

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మానకొండూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా నెల్లి శ్రీనివాస్ ఎన్నికైనట్లు మండల అధ్యక్షుడు నెల్లి శంకర్ సోమవారం తెలిపారు. యూత్ అధ్యక్షునిగా బిలవేణి రమేష్, మండల యూత్ కార్యదర్శిగా పిట్టల శ్రీనివాస్ నియమించినట్లు తెలిపారు. నా నియమాకానికి సహకరించిన మండల అధ్యక్షుడు నెల్లి శంకర్, ముదిరాజ్ సంఘం నాయకులకు నెల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## వంశీకృష్ణపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బోజ్జ వంశీకృష్ణ పై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.జూలపల్లి మండల కేంద్రానికి చెందిన పాఠకుల మహేష్ చేపలు కొనుక్కోవడానికి బస్టాండుకు వచ్చాడు. పక్కనే ఉన్న వైన్ షాపులో బాత్రూమ్కు వెళ్లి తిరిగి వస్తుండగా వంశీకృష్ణ కొంతమందితో గొడవ పడుతుండగా మహేష్‌కు ఫోన్ రావడంతో మాట్లాడే సమయంలో మా గురించి వీడియో తీస్తున్నామని వంశీకృష్ణ కులం పేరుతో బూతులు తిట్టి దాటి చేశాడని ఎందుకు దాడి చేశావని మహేష్ అన్న సురేష్ అడగగా అతనిపై కూడా కులం పేరుతో దూషించి దాడి చేశాడని ఫిర్యాదు చేయడంతో వంశీకష్ణపై కేసు నమోదు చేసినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో నాలుగు లక్షల సిడిపి ఎమ్మెలీకస నిధులతో చేపట్టిన వాటర్ ఫ్లాంట్‌ను ప్రారంభించారు. ఆనంతరం 10 లక్షల ఎస్టీఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భానుప్రసాదరావు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. తన స్వగ్రామంలో ప్రజలు కోరిన పనులను పూర్తి చేసినందుకు సంతోషంగా ఉందా అన్నారు.ప్రజలు అభివృద్ధిని కాంక్షించే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,సర్పంచులు దేవరనేని ప్రభావతి,మాడ కొండల్‌రెడ్డి,బూర్ల సింధుజ,ఐలయ్యయాదవ్,కొండయ్య కే.వెంటేశ్వరావు,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి,టిఆర్ఎస్ మండల కొండల్‌రెడ్డి,బూర్ల సింధుజ,ఐలయ్యయాదవ్,కొండయ్య,కే వెంకటేశ్వరరావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,ఉపసర్పంచ్ మల్లేశం,కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్,ధూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రసాదరావు,నాయకులు వేణు,మాధవరావు,నర్నేని సుధాకర్‌రావు,టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుమలేష్ లతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం పూర్వ విద్యార్థి తాటికంటి పవన్ నోట్‌పుస్తకాలు, పెన్నులు తన సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. ముత్తారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగం శ్రీనివాస్, స్రవంతి, శ్రీధర్, దేవేందర్, మారుతి తదితరులున్నారు.

## బిఎల్‌ఓలతో తహశీల్దార్ సమావేశం

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం తహశీల్దార్ ఆర్.పద్మావతి అన్ని గ్రామాల బిఎల్‌ఓలతో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. జనవరి 01, 2023కల్లా 18 సంవత్సరాలుగా నిండిన వారిని ఓటరు జాబితాలో చేర్చడంపై ఈ సమావేశాన్ని చేపట్టారు. ఓటరు జాబితాలో పేరు చేర్చడం, పేర్లలో సవరణలు, ఓటరు జాబితా నుంచి తొలగింపునకు ఫారం 6, 6ఎ, 7, 8లో డిసెంబర్ 08, 2022లోగా దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ బిఎల్‌ఓలకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ఐలు రాజిరెడ్డి, శ్రీధర్ బిఎల్‌ఓలు ఉన్నారు.

## స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా వ్యాసరచన పోటీలు

*జనగామ టౌన్, నవంబరు21 ప్రభాతవార్త :*

స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా సోమవారం జనగామ పట్టణంలోని అరబిందో హైస్కూల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్-2023పై వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, డ్రామా కాంపిటీషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ జె.రజిత పాల్గొని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లిగారి మధు, మెప్మా పీడీ హర్షవర్ధన్, వాణిశ్రీ, టీఎంసీ రాజేందర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైద్యవిద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం

*లక్ష్మణచాంద, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో వైద్య విద్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోనఇ ఎంపిడివో సమావేశ మందిరంలో ఎంపిపి అడ్వాల పద్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంకు రాష్ట్ర అటవీ, పర్యావరణ న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మన ఊరు మన బడి పథకం కింద మండలంలో మొత్తం 11 పాఠశాలలు ఎంపిక అయ్యాయని ఎంఈవో మధుసూదన్ తెలిపారు. ఎన్ని పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు ఎంపిక అయ్యాయని మంత్రి ఎంఈవోను అడుగగా ఆయన సరైన సమాధానం ఇవ్వకపోవడంతో మీరు ఏ మండల విద్యాధికారి అని అడిగారు. తను ఆరు మండలాలకు ఇంచార్జిగా పనిచేస్తున్నానని సమాధానం ఇవ్వడంతో వెంటనే డిఈవోతో మాట్లాడి ఒక వ్యక్తికి ఎన్ని మండలాలకు ఇంచార్జిగా వ్యవహరిస్తే ఎలా విధులు నిర్వహిస్తారని మంత్రి అడిగారు. మండలంలో ధర్మారం, కనకాపూర్,



చామన్‌పల్లిలో పనులు పూర్తయ్యాయని, ఇక్కడ రంగులు వేస్తున్నారని ఎంఈవో తెలిపారు. 16,600 ఎకరాల్లో పంటలు సాగు అయ్యాయని వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇందులో 10300 ఎకరాలలో వరి 3660, మొక్కజొన్న 1600 ఎకరాలలో, పసుపు 650 ఎకరాలలో పత్తిసాగు చేశారన్నారు. రైతులకు రైతుబంధు కింద మొత్తం 84 కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. 67 మంది రైతులకు వివిధ కారణాలతో మృతిచెందారని, వీరికి రైతుభీమా ద్వారా 33 కోట్ల 5 లక్షల రూపాయలు వచ్చాయన్నారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాకఉ ఇటీవలే వైద్య కళాశాల మంజూరు నర్సింగ్ కళాశాల కూడా మంజూరు అయ్యాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో 24 మంది స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారన్నారు. జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో 350 బెడ్ల సౌకర్యంతో నూతన ఆసుపత్రి భవనం, నిర్మాణంలో లక్ష్మణచాంద కూడా త్వరలోనే 30 పడకల ఆసుపత్రి కూడా తనవంతుగా కషి చేస్తామన్నారు.

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ...**

అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి ఇంక్రరణ్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈవో సుధీర్‌కుమార్, నిర్మల్ డిఎస్పీ జీవన్‌రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎంపిపి అడ్వాల పద్మ, ఎంపిడివో శేఖర్, వైస్ ఎంపపి కల్పన, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే తెలంగాణ మోడల్ రాష్ట్రం

**- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

వేములవాడ, ప్రభాతవార్త



దేశంలోనే తెలంగాణ మోడల్ రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం ఆయన వేములవాడ రాజరాజేశ్వరస్వామవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలు అభివృద్ధి చేయడం కేసీఆర్ సంకల్పం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరందిస్తున్నామని రాష్ట్రంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తూ మూడు కోట్లకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్ష సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలో మండలాలు మున్సిపాలిటీలు గ్రామపంచాయతీల ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన మరింత చేరువ చేస్తున్నామన్నారు. సమైక్యాంధ్రలో తెలంగాణలోని ప్రముఖ ఆలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని కేసీఆర్ ఆలయాలకు నిధులు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎమెమ్మెల్యే రమేష్‌బాబుతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలంలో భీమారంను నూతనంగా మండలంగా ఏర్పాటు చేయడంతో అక్కడ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభ ఉత్సవాలు చేసేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్దులకు వికలాంగులకు ఈ కష్టాలు తప్పవా...

**- ఓట్ల కోసం ఒక్కరోజులో ర్యాంపులు నిర్మిస్తారే ప్రజల అవసరాలకు నిర్మించరా...**

ముస్తాబాద్, ప్రభాతవార్త :



అధికారుల నిర క్ష్యమా ప్రభుత్వ నిర్లక్ష్యమా ఎవరి అలసత్వమో కానీ మండలంలోని తహసీల్దార్ కార్యాలయానికి భూ రిజిస్ట్రేష్లన కోసం, ప్రతీ సోమవారం కార్యా లయంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చే వికలాంగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్ళే వయో వృద్దులు, వికలాంగులు తహ సీల్దార్ కార్యాలయం మెట్లు ఎక్కడానికి నానా తంటాలు పడాల్సి వస్తుంది. వికలాంగులనైతే మెట్ల వద్ద ర్యాంపు లేక వీల్ చైర్ అందుబాటులో లేకపోవడంతో ఆఫీసులోని ఓ కుర్చీ తెచ్చి అక్కడ ఉన్న వారిని బ్రతిమాలి బ్రామాలి ఓ నలుగురిని కూడగట్టుకొని ఆఫీసు లోపలికి, బయటకు తీసుకెళ్ళాల్సిన పరిస్థితిలో ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారు. ఎలక్షన్ల కోసం అయితే ఒక్క రోజు పోలింగ్ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులను అప్పటికప్పుడు నిర్మింపజేసే అధికారులకు ఇప్పుడు వయోవృద్దుల, వికలాంగుల కష్టాలు పట్టవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే తహసీల్దార్ కార్యాలయం వద్ద వయో వృద్దులకు, వికలాంగులకు ఇబ్బందులు కలగకుండా ర్యాంపు నిర్మాణం చేపట్టి వీల్ చైర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆర్ఐ కి ఘన సన్మానం

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న దొంత రాజేశ్వరి 5వ తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్ షిప్ 2022-23 సంవత్సరంలో వీలు విద్య పోటీల్లో గోల్డ్ మోడల్ సాధించినందుకు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సంతోష్‌రెడ్డి,సిబ్బంది పెద్దూరి నారాయణ, మహేంధర్,అశోక్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కందేపి రాణీప్రసాద్ రచించిన

**- బొటానికల్ జూ పుస్తకం ఆవిష్కరణ**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త :



డాక్టర్ కందేపి రాణిప్రసాద్ రచించిన 'బొటానికల్ జూ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అరకు లోయలో జరిగిన ఒక కార్యక్రమంలో అక్కడి ఎమ్మెల్యే శ్రీ చెట్టి తదితరులు బొటానికల్ జూ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సిరిసిల్లకు చెందిన సృజన్ చిల్డ్రన్ హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందేపి రాణిప్రసాద్ చిన్నారులకు ఉపయోగపడేలా అనేక పుస్తకాలను రచిస్తూ పలు అవార్డులను కూడ పొందారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులకు సులభంగా సైన్స్ అర్థమయ్యేలా రచించారని రచయిత్రి డాక్టర్ రాణిప్రసాద్‌ను అభినందించారు. ప్రతి తల్లిదండ్రులు ఈ పుస్తకాలను చదివితే చిన్నారుల ఆరోగ్యం, చదువు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుస్తాయని తెలిపారు. రాణిప్రసాద్ రచనల పుస్తకాలను అక్కడి స్కూల్ విద్యార్థులకు కావాలని 50 పుస్తకాలను తీసుకున్నారు. పుస్తకాన్ని చదివిన పలువులు రచయిత్రిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సృజన్ సిందూర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగపేటలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం

మానకొండూర్, ప్రభాతవార్త:



ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా మానకొండూర్ మండలంలోని రంగపేట గ్రామ మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగపేట గ్రామ సంఘం అధ్యక్షుడు గుండి సమ్మయ్య మాట్లాడుతూ మత్స్య కార్మికుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి జెట్టి సంపత్ ముదిరాజ్, ఉపాధ్యాక్షుడు హరి రంగయ్య ముదిరాజ్, బోయిన కొమురయ్య, డైరెక్టర్లు గుండె రాజు, బోయిన అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:



ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల అధ్యక్షుడు నెల్లి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా నెల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ మత్స్య కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేసినందుకు ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ముందుగా మండల కేంద్రంలో ముదిరాజ్, కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల కవితమధు, రామాంజనేయ, మండల ఉపాధ్యక్షుడు గట్టు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి పప్పు సమ్మయ్య, తాళ్ల శేఖర్, నెల్లి మురళి, బోయిన వెంకటేష్, పప్పు మల్లేశం, బాలంకి మల్లేశం, యువజన సంఘం ఉపాధ్యక్షుడు వీర్ల దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో రోడ్డు విస్తరణ జాప్యంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతుందని సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్టీఆర్ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు పార్టీ నాయకులు నోటికి నల్లగుడ్డలు ధరించి శాంతియుత ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం మొదలైన రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా సాగక రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించి వదిలేయడంతో వేగంగా జరగని రోడ్డు పనుల వల్ల రోడ్డుపై వాహనాలు వెళ్లడంతో దుమ్మూ, దూళీతో తీవ్ర అనారోగ్య సమస్యలపాలవుతున్నారని అన్నారు. రోడ్డు పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. రోడ్డు వెడల్పు పనులు త్వరగా చేపట్టి పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. శాంతియుత నిరసన ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని ఈ నిరసన చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిశోర్ నాయక్, టిపిసిసి సభ్యులు వెడ్మ బొజ్జు, కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ పార్టీ అధ్యక్షులు నిమ్మల రమేష్, మేడంపల్లి సర్పంచ్ రాజునాయక్, సుర్జాపూర్ ఎంపిటిసి జంగిలి శంకర్, మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షుడు కడార్ల గంగనర్సయ్య, సీనియర్ నాయకులు తోట సత్యం, మడిగెల గంగాధర్, శెట్టి శ్యామ్, నేత శ్యామ్, మైనార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ జహీర్ అహ్మద్, సలీఖాన్, షౌకత్‌ఖాన్, సజ్జు, సలీ, యూత్ కాంగ్రెస్ నాయకఉలు సాబీర్, ఎన్ఎస్‌యుఐ నాయకులు సచిన్, డింపుల్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**మండల కేంద్రం, గ్రామాల్లో ఎగిరిన ముదిరాజ్‌ల జండా**

చిగురుమామిడి, ప్రభాతవార్త



ప్రపంచ మత్స్యకారులల దినోత్సవంతో బాటు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో బాటు వివిధ గ్రామాల్లో సోమవారం రోజున ఆయా శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముదిరాజ్ జండా ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులకు, సహకార సంఘాల అధ్యక్షులను శాల్వాలతో సన్మానించారు. కార్యక్రమ ముఖ్య అతిథి గీకురు రవీందర్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్య పోరాటాల ద్వారా కొంత మేర అభివృద్ధి జరిగిందని, ముదిరాజ్‌ల చిరకాల కోరికైన బీసీ డీ గ్రూప్‌నుండి బీసీ ఏ గ్రూప్‌కు మార్చాలన్నారు. రాష్ట్ర ఫిషరీస్ డెవలఫ్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటుచేసి 1000కోట్ల నిధులివ్వాలని కోరారు. జనాభాలో 12శాతం ఉన్న ముదిరాజ్‌లు దామాషా పద్ధతిన రాజ్యాధికార వాటా సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ అధ్యక్షులు పెసరి రాజేశం, జిల్లా కార్యదర్శి కూన మహేందర్, పిల్లి తిరుపతి, సర్పంచ్‌లు జక్కుల రవి, సన్నీల్ల వెంకటేష్, ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు చెరుకు సంజీవ్, గందె చిరంజీవి, మామిడి సంపత్, గూళ్ళ బాలయ్య, గందె సంతోష్, బరిగెల సదానందం, కాశబోయిన నర్సయ్య, పొన్నం వెంకటరాజయ్య, జెట్టి తిరుపతి, చెరుకు నర్సయ్య, అన్నాండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సౌలభ్యం కోసమే కొత్త మండలాలు ఏర్పాటు





మొదటి పేజీ తరువాయి...

**- మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మండలం భీమారం మండలాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన భీమారం మండలం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మండలం ఏర్పడిందని, ముఖ్యమంత్రి మండల ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎనిమిది ఏండ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో అద్భుతాలు సృష్టించిన విజనరీ ముఖ్యమంత్రి కేసీఆర్‌యన్నారు. అనంతరం మండలంలో దివ్యాంగులకు మంజూరైన బ్యాటరీ ట్రై సైకిళ్లు, మూడు చక్రాలు స్కూటీలను, దళితబంధు మంజూరీ అయిన వ్యాన్‌ను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ రవినాయక్, జడ్పీ చైర్మెన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతోపాటూ స్థానిక టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్స్ అందజేత:** భీమారం మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా కథలాపూర్ మండలంలోని పలువురు దివ్యాంగులకు ఎమె ్మల్యే రమేష్‌బాబు, జడ్పీ చైర్మెన్ దావ వసంతలు బ్యాటరీ సైకిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, వైస్ చైర్మెన్ కిరణ్‌రావు, నాయకులు కల్లెడ శంకర్, హరీష్, కిరణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవితో కలిసి మంత్రికి స్వామివారి ప్రసాదం అందజేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 32 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కరం కొరుతూ వచ్చిన ఫిర్యాదులను ఓపిక విని వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెడింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## రాజన్న ఆలయంలో

# భక్తజన సంద్రం

**- కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**- భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు**



**వేములవాడ, ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం భక్తులతో జనసంద్రంగా మారింది. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు వాటర్ షవర్‌ల కింద పుణ్యస్నానాలు చేసి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్యకళ్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామవారి దర్శనానికి దాదాపు 5 గంటల సమయం పట్టింది. ఆలయం ముందు రావిచెట్టు వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించారు. సాయంత్రం ఆలయంలో వైభవంగా మహాలింగార్చన గావించారు. దాదాపు 50 వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థులకు పతకాలు



**కోరుట్ల, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కాంటినెంటల్ శోటోకన్ కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 18, 19, 20వ తేదిల్లో మూడు రోజుల పాటూ జరిగిన 7వ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంఫియన్‌షిప్ సీఎస్‌కేఐ కప్ -2022జాతీయ స్థాయి కరాటే పోటీలు జరిగాయి. కాగా కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ అల్లె రమేష్ టీం సభ్యులు 3రోజుల పాటూ జరిగిన పోటీల్లో కటా, కుమ్మితే విభాగంలో, జూనియర్ సీనియర్ పిల్లలు పోటీపడి అత్యధిక ప్రతిభ చూపి ఒక గోల్డ్, రెండు సిల్వర్, 11బ్రోంజ్ మెడల్స్ సాధించారు. విద్యార్థులు వనృష్ బంగారు, హనుమంత్, జ్ఞానేవ్వర్ వెండి, రిషిత్‌కుమార్, నిక్షిత్‌కుమార్, హర్షిత్‌రావు, దీపక్, రోహిత్, హాసిని, హేమంత్, లలిత్‌చంద్రలు కాంస్య, రిషికేష్ 2కాంస్య పతకాలు సాధించినట్లు కరాటే కోచ్ రమేష్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు ఇండియా చీఫ్ శ్రీనివాసన్, తెలంగాణ చీఫ్ వసంత్‌కుమార్‌లు అందజేశారు.

# ప్రజా వాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలుపుతూ అర్జిదారునికి అందజేయాలని సూచించారు. మొత్తం 28 దరఖాస్తులు రాగా భూసంబంధిత, రెవెన్యూ సమస్యలు 8, ఇతర శాఖలకు సంబంధించి 20 అర్జిలు వచ్చిన్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులున్నారు.

